☐ అర్ధ మీటరు కన్నా తక్కువ

☐ అర్ధ మీటరు కన్నా ఎక్కువ



☐ అర్ధ మీటరు కన్నా తక్కువ

☐ అర్ధ మీటరు కన్నా ఎక్కువ



☐ అర్ధ మీటరు కన్నా తక్కువ

☐ అర్ధ మీటరు కన్నా ఎక్కువ



☐ అర్ధ మీటరు కన్నా తక్కువ

☐ అర్ధ మీటరు కన్నా ఎక్కువ

పరిశీలించి తెలుసుకుందామా!

మీ ఇంటిలో ఉన్న వస్తువుల యొక్క పొడవును పరిశీలించి, వాటి పేర్లను పట్టిక చేయుము.

అర్ధ మీటరు కన్నా ఎక్కువ	అర్ధ మీటరు కన్నా తక్కువ

నేర్చుకుందామా!

పొడవులను పరిశీలించి వాటిలో ఏది పొడవైనది, ఏది పొట్టిదైనది అని మీ వల్ల చెప్పుటకు వీలగునా?





చేసి చూద్దామా!

ఒకే పొడవు గల రెండు పుల్లలను తీసుకొని వాటి ప్రారంభ బిందువులు వేర్వేరు చోట్ల ఉండునట్లు నల్లబల్లపై ఉంచుము. వాటిలో పొడవైనది ఏది? పొట్టిదైనది ఏది? లేదా రెండు సమాన పొడవు కలదా? వంటి ప్రశ్నలు విద్యార్థులను అడుగుము. తర్వాత మీటరు కొలమానాన్ని ఉపయోగించి కొలిచి పొడవు మారదు అనే లక్షణం గురించి తెలుసుకొనేటట్లు మార్గనిర్దేశం చేయుము.

పరిశీలించి తెలుసుకుందామా!

ఇవ్వబడిన చిత్రములో ఏది పొడవైనది; ఏది పొట్టిదైనది; ఏది సమాన పొడవు కలది అని చర్చించుము.





మిక్కిలి పొడవైన వారు ఎవరు? చర్చించుము.



మిక్కిలి పొట్టి జంతువు ఏది? చర్చించుము.







అభ్యసన ప్రయాణం!

క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

1. అప్రమాణిక స్థిర కొలతను (✓) చేయుము.

(అ)  (ఆ)  (ఇ)  (ఈ) 

2. ప్రామాణిక కొలతను (✓) చేయుము.

(అ) జాన (ఆ) మూర (ఇ) కాలి అడుగు (ఈ) మీటరు

3. ఒక మీటరు కన్నా ఎక్కువ పొడవు గల వస్తువును (✓) చేయుము.

(అ)  (ఆ)  (ఇ)  (ఈ) 

4. అర్ధ మీటరు కన్నా తక్కువ పొడవు గల వస్తువును (✓) చేయుము.

(అ)  (ఆ)  (ఇ)  (ఈ) 

5. పొడవైనది ఏది? కారణం చెప్పుము.

నేను నేర్చుకున్నవి

నేను,

ప్రామాణిక కొలతల యొక్క ఆవశ్యకతను గ్రహించగలను. ☐

వస్తువుల పొడవు ఒక మీటరు కన్నా ఎక్కువ / తక్కువ అని కనుగొనగలను. ☐

వస్తువుల పొడవు అర్ధ మీటరు కన్నా ఎక్కువ / తక్కువ అని కనుగొనగలను. ☐

వస్తువుల యొక్క పొడవు మారదు అను లక్షణంను కనుగొనగలను. ☐

8. మిగిలినవి ఎన్ని?

నేర్చుకుందామా!

పాఠశాల గ్రంథాలయంలో రవి, సీత, కవిత, సురేష్ మరియు వాసు మొదలగువారు శీర్షికల ప్రకారము వర్గీకరించిన పుస్తకాలను వాటి స్థానాలలో అమర్చడం ప్రారంభించారు.



అభ్యసిద్దామా!

	ప	ఒ
గణిత పుస్తకాల సంఖ్య		
అమర్చబడిన గణిత పుస్తకాల సంఖ్య		
అమర్చవలసిన గణిత పుస్తకాల సంఖ్య		

	ప	ఒ
కథల పుస్తకాల సంఖ్య		
అమర్చబడిన కథల పుస్తకాల సంఖ్య		
అమర్చవలసిన కథల పుస్తకాల సంఖ్య		

అభ్యసిద్దామా!

విజ్ఞానశాస్త్ర పుస్తకాల సంఖ్య

అమర్చబడిన విజ్ఞానశాస్త్ర పుస్తకాల సంఖ్య

అమర్చవలసిన విజ్ఞానశాస్త్ర పుస్తకాల సంఖ్య

	ప	ఒ
−		

అమర్చబడిన గణిత పుస్తకాల సంఖ్య

అమర్చబడిన కథల పుస్తకాల సంఖ్య

అమర్చబడిన విజ్ఞానశాస్త్ర పుస్తకాల సంఖ్య

అమర్చబడిన మొత్తం పుస్తకాల సంఖ్య

	వ	ప	ఒ
+			

మొత్తం పుస్తకాల సంఖ్య

అమర్చబడిన మొత్తం పుస్తకాల సంఖ్య

అమర్చవలసిన మొత్తం పుస్తకాల సంఖ్య

	వ	ప	ఒ
−			

పరిశీలించి తెలుసుకుందామా!

వృత్తాసమును అంచనా వేసి జతపరచుము.

92-61 67-14 48-12

86-35 50 కన్నా ఎక్కువ 50 కన్నా తక్కువ 63-11

74-20 84-25 99-50

చేసి చూద్దామా!

స్థానమార్పిడి లేకుండా తీసివేయుట



విద్యార్థులను ఇద్దరిద్దరుగా విభజించుము. ఒక విద్యార్థిని నిర్ణీత సంఖ్యలో పూసలను తీసుకొనమనవలెను. మరొక విద్యార్థిని అందులో కొంత పూసలని అడిగి తీసుకోనమనవలెను. మొదటి విద్యార్థి దగ్గర మిగిలి ఉన్న పూసలను లెక్కించి తెలుపమనవలెను.

అభ్యసిద్దామా!

తీసివేసి జవాబును కనుగొనుము.



	వం	ప	ఒ
	1	6	7
−		4	5



	వం	ప	ఒ
	1	4	9
−	1	0	2

తీసివేసి వ్రాయుము.

	వం	ప	ఒ
	4	5	7
−			5

	వం	ప	ఒ
	8	7	9
−			6

	వం	ప	ఒ
	7	6	9
−		2	3

	వం	ప	ఒ
	9	4	5
−		3	2

	వం	ప	ఒ
	8	6	9
−	2	5	3

	వం	ప	ఒ
	6	3	7
−	1	2	4

	వం	ప	ఒ
	9	1	5
−	2	0	0

	వం	ప	ఒ
	7	9	6
−	3	5	6

నేర్చుకుందామా!

తీసివేయుము: 365 – 178 = ?

స్థానమార్పిడితో తీసివేత



	వందలు	పదులు	ఒకట్లు
	3	6	5
–	1	7	8

మెట్టు – 1
ఒకట్లను తీసివేయుము.
6 పదులు
5 ఒకట్లను
5 పదులుగాను
15 ఒకట్లుగాను
స్థానమార్పిడి చేయుము.



	వందలు	పదులు	ఒకట్లు
		5	15
	3	~~6~~	~~5~~
–	1	7	8
			7

మెట్టు – 2
ఒకట్లను తీసివేయుము.
15 ఒకట్లు
– 8 ఒకట్లు
= 7 ఒకట్లు



	వందలు	పదులు	ఒకట్లు
		5	15
	3	~~6~~	~~5~~
–	1	7	8
			7

మెట్టు – 3
పదులను తీసివేయుము.
3 వందలు
5 పదులను
2 వందలుగాను
15 పదులుగాను
స్థానమార్పిడి చేయుము.



	వందలు	పదులు	ఒకట్లు
	2	15	15
	~~3~~	~~6~~	~~5~~
–	1	7	8
		8	7

మెట్టు – 4
పదులను తీసివేయుము.
15 పదులు
– 7 పదులు
= 8 పదులు



	వందలు	పదులు	ఒకట్లు
	2	15	15
	~~3~~	~~6~~	~~5~~
–	1	7	8
	1	8	7

మెట్టు – 5
వందలను తీసివేయుము.
2 వందలు
– 1 వంద
= 1 వంద

365 – 178 = 187

చేసి చూద్దామా!

స్థానమార్పిడితో తీసివేత



ఇద్దరు విద్యార్థులను పిలిచి ఒకరు కొన్ని పూసలను తీసుకొని మరొకరు అడిగే సంఖ్య ప్రకారము స్థానమార్పిడి చేసి ఇవ్వమనవలెను. తరువాత వారి దగ్గర మిగిలిన పూసలను లెక్కించి చెప్పమని చెప్పుము.

అభ్యసిద్దామా!

పూసలను ఉపయోగించి తీసివేసి జవాబును కనుగొనుము.

	వం	ప	ఒ
	1	8	5
−		9	8

	వం	ప	ఒ
	3	3	7
−	2	6	5

	వం	ప	ఒ
	8	0	0
−	1	3	6

మిగిలిన మొత్తమును కనుగొనుము.

నీ వద్ద ఉన్న మొత్తం	ఖర్చు చేసిన మొత్తం	మిగిలిన మొత్తం
		

	వం	ప	ఒ
−			

అభ్యసిద్దామా!

తీసివేసి వ్రాయుము.

వం	ప	ఒ
4	7	3
−			9

వం	ప	ఒ
6	4	7
−			8

వం	ప	ఒ
7	6	3
−		7	9

వం	ప	ఒ
8	9	5
−		7	8

వం	ప	ఒ
4	5	3
−	1	7	9

వం	ప	ఒ
6	7	4
−	4	8	6

వం	ప	ఒ
6	1	4
−	5	7	8

వం	ప	ఒ
4	0	6
−	2	9	7

వం	ప	ఒ
3	2	0
−	1	4	5

తీసివేసి, సరికాని దానిని గుర్తించి, దానిని సరి చేయుము.

5	3	6	
−	1	6	8
4	3	2	

4	3	0	
−	2	1	8
2	2	8	

6	5	4	
−	2	3	6
4	2	8	

8	2	6	
−		6	4
1	8	6	

వం	ప	ఒ
5	3	6
−	1	6	8

వం	ప	ఒ
4	3	0
−	2	1	8

వం	ప	ఒ
6	5	4
−	2	3	6

వం	ప	ఒ
8	2	6
−		6	4

అభ్యసిద్దామా!

క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

1. ఒక పాఠశాలలో 567 👧 ఉన్నారు. వారిలో 234 👧 విహారయాత్రకు వెళ్లిన, విహారయాత్రకు వెళ్ళని 👧 ఎంత మంది?



	వం	ప	ఒ
−			

2. ఒక అంగడిలో 845 🧸 ఉండెను. వాటిలో 578 🧸 అమ్మినట్లయితే, అమ్మబడని 🧸 ఎన్ని?



	వం	ప	ఒ
−			

3. ఒక గ్రంథాలయంలోని 870 📗 నుండి 418 📗 చదువుటకు తీసుకెల్లినట్లయితే, మిగిలిన 📗 ఎన్ని?



	వం	ప	ఒ
−			

4. అమల పొదుపు చేసిన 🐖 మొత్తం ₹900. దాని నుండి 🐖 ₹562ను ఖర్చుచేసినట్లయితే, మిగిలిన మొత్తం డబ్బు ఎంత?



	వం	ప	ఒ
−			

పరిశీలించి తెలుసుకుందామా!

విడువబడిన ప్రతిపాదనలను పూర్తిచేయుము.

కూడిక ప్రతిపాదనలు	తీసివేత ప్రతిపాదనలు
125 + 150 = 275	275 - 125 = 150
	275 - 150 = 125
100 + 80 = 180	180 - 80 = 100
	☐ - ☐ = ☐
190 + 30 = 220	☐ - ☐ = ☐
	☐ - ☐ = ☐
111 + 112 = 223	☐ - ☐ = ☐
	☐ - ☐ = ☐

క్రింది నిత్యజీవిత లెక్కలకు తగిన ప్రతిపాదనను (✓) చేయుము.

1. ఒక పెట్టెలో 115 జామకాయలు, 175 ఆరంజ్ పండ్లు ఉండినట్లయితే, ఆ పెట్టెలో ఉన్న మొత్తం పండ్ల సంఖ్యను కనుగొనుము.

   అ) 290 + 115 = 175 ☐ ఆ) 115 + 175 = 290 ☐

   ఇ) 290 - 115 = 175 ☐ ఈ) 290 - 175 = 115 ☐

2. అరుణ్ వద్ద ₹95 ఉండెను. చేతి గడియారంను కొనుటకు అతనికి ఇంకను ఎంత డబ్బు అవసరమగును?



   అ) ₹140 - ₹95 = ₹45 ☐ ఆ) ₹140 - ₹45 = ₹95 ☐

   ఇ) ₹140 - ₹95 = ₹235 ☐ ఈ) ₹95 - ₹45 = ₹140 ☐

అభ్యసన ప్రయాణం!

1. అంచనా వేసి, సరైన దానిని (✓) చేయుము.

65-14

☐ 50 కన్నా తక్కువ.

☐ 50 కన్నా ఎక్కువ.

2. తీసివేసి వ్రాయుము.



	వం	ప	ఒ
	3	4	5
−	1	0	6

3. తీసివేసి వ్రాయుము.

	వం	ప	ఒ
	8	7	0
−	3	9	5

4. తీసివేసి వ్రాయుము.

900 − 199

	వం	ప	ఒ
−			

5. ఒక పండ్ల వ్యాపారి వద్ద 850 మామిడి పండ్లు ఉన్నాయి. వాటిలో 527 మామిడి పండ్లను అమ్మినట్లయితే, అతని దగ్గర మిగిలిన మామిడి పండ్లు ఎన్ని?

పండ్ల వ్యాపారి వద్ద ఉన్న మామిడి పండ్ల సంఖ్య

అమ్మిన మామిడి పండ్ల సంఖ్య

మిగిలి ఉన్న మామిడి పండ్ల సంఖ్య

	వం	ప	ఒ
−			

నేను నేర్చుకున్నవి

నేను,

మూడంకెల సంఖ్యలో తీసివేతను స్థానమార్పిడి లేకుండా కనుగొనగలను. ☐

మూడంకెల సంఖ్యలో తీసివేతను స్థానమార్పిడితో కనుగొనగలను. ☐

తీసివేతకు సంబంధించిన జీవిత లెక్కలకు జవాబును కనుగొనగలను. ☐

నేనే చేస్తాను

క్రింది ప్రశ్నలకు జవాబులివ్వుము.

1. (i) కూడి వ్రాయుము.

	వం	ప	ఒ
	4	3	2
+	5	4	7

(ii) కూడి వ్రాయుము.

	వం	ప	ఒ
	3	7	8
+	4	2	9

2. ఒక పాఠశాలలో 128 మంది బాలురు 137 మంది బాలికలు ఉన్నట్లయితే, ఆ పాఠశాలలో గల మొత్తం విద్యార్థులు ఎంత మంది?

బాలుర సంఖ్య

బాలికల సంఖ్య

మొత్తం విద్యార్థుల సంఖ్య

	వం	ప	ఒ
+			

3. (i) తీసివేసి వ్రాయుము.

	వం	ప	ఒ
	7	8	6
−	4	3	2

(ii) తీసివేసి వ్రాయుము.

	వం	ప	ఒ
	9	5	4
−	5	7	8

4. 350 పువ్వులతో ఒక దండ తయారుచేసిరి. అందులో 109 గులాబీ పువ్వులు అయిన, మిగిలిన పువ్వుల సంఖ్య ఎన్ని?

దండలో ఉన్న పువ్వుల సంఖ్య

దండలో ఉన్న గులాబీ పువ్వుల సంఖ్య

మిగిలిన పువ్వుల సంఖ్య

	వం	ప	ఒ
−			

5. ప్రతిపాదనను పూర్తిచేయుము.

170 + 80 = 250

☐ - ☐ = ☐

☐ - ☐ = ☐

నేనే చెప్తాను

6. సరికాని దానిని కనుగొని చెప్పుము.

	వం	ప	ఒ
	3	2	7
+	1	7	8
	4	9	15

	వం	ప	ఒ
		4	
	4	3	9
+	2	1	5
	6	8	1

	వం	ప	ఒ
		1	
	6	4	8
+	2	3	3
	8	7	1

	వం	ప	ఒ
	7	1	8
+	9	7	
	16	8	8

7. సరికాని దానిని కనుగొని చెప్పుము.

	వం	ప	ఒ
	5	1	6
−	1	8	9
	4	7	3

	వం	ప	ఒ
	6	7	0
−	4	3	5
	2	4	5

	వం	ప	ఒ
			13
	7	4	~~3~~
−	5	3	5
	2	1	8

	వం	ప	ఒ
		17	
	9	~~7~~	1
−	9	8	
		9	1

కార్యాచరణ

8. మీ స్నేహితులకి ఇష్టమైన ఆహారపదార్థాల పేర్లను అడిగి పట్టికను పూర్తిచేయుము.

ఆహార పదార్థాల పేరు	సరళరేఖ చిహ్నాలు	స్నేహితుల సంఖ్య

9. మీరు ఉపయోగించే వస్తువుల పొడవులను పరిశీలించి పట్టికను పూర్తిచేయుము.

అర్ధ మీటరు కంటే ఎక్కువ	అర్ధ మీటరు కంటే తక్కువ

అభ్యసన ప్రయాణం

- 1 నుండి 999 వరకు గల సంఖ్యల తీసివేత.
- 1 నుండి 999 వరకు గల సంఖ్యల కూడిక.
- 1 నుండి 999 వరకు గల సంఖ్యలను పోల్చుట.
- 1 నుండి 999 వరకు గల సంఖ్యలను చదువుట మరియు వ్రాయుట.
- ముఖాలు, అంచులు మరియు శీర్షాలు ఆధారంగా ఆకారములను విభజించుట.

మూడవ తరగతి

ప్రథమాంతరము

విజ్ఞానశాస్త్రము



ముందుమాట

తమిళనాడు రాష్ట్ర విద్యా విధానం (TNSEP) **2025** ఆధారంగా ఈ పర్యావరణ అధ్యయన పాఠ్య పుస్తకం రూపొందించబడింది. ఈ పాఠ్య పుస్తకం పిల్లలకేంద్రంగా అనుభవ పూర్వక మరియు అన్వేషణాత్మక అభ్యాసంపై దృష్టి సారించి రూపొందించబడింది

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ముఖ్యమైన కార్యకలాపాలు



పరిశీలిద్దాం చర్చిద్దాం

చిత్రాలు మరియు నిజ జీవిత పరిస్థితుల గురించి చర్చించడం ద్వారా పరిశీలన ,ప్రశ్నలు అడగడం, పోల్చడం మరియు వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడం.



చేసి అభ్యసిద్దాం

సాధారణ పద్ధతుల ద్వారా అన్వేషణ, సృజనాత్మకత, జ్ఞానం మరియు సమోదు చేసే నైపుణ్యాలను మెరుగుపరచడం



చేసి పరిశీలిద్దాం

చిన్న చిన్న ప్రయోగాల ద్వారా ఊహించడం పరిశీలించడం కారణాలను తెలుసుకోవడం మరియు ముగింపుకు రావడం వంటి నైపుణ్యాలను ప్రోత్సహించడం.



కృత్య సమయం

ఆటలు మరియు ఇతర కార్యకలాపాల ద్వారా అన్వేషించడం సహకారం మరియు వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడం

ప్రథమాంతరంలో పాఠ్యపుస్తకంలోని రెండు అధ్యాయాలలో ప్రగతిశీల అభ్యాస విధానం (progressive learning) అనుసరించబడింది

నా సురక్షిత ప్రపంచము



- నేను వివిధ రకముల శారీరక కదలికలను గుర్తిస్తాను. శారీరక కదలికలకు కీళ్ళు ఎలా సహాయపడతాయో వివరిస్తాను.
- సమన్వయ స్థితిలో స్థూల మరియు సూక్ష్మ కదలికలను అనుచిత భంగిమలు చేయుటకు ప్రయత్నిస్తాను.
- వేర్వేరు సందర్భాలలో భద్రతా సహిత మరియు భద్రతారహిత ప్రవర్తనలను పోల్చుతాను.
- సురక్షిత నియమాలను పాటిస్తాను.

చిన్న జీవరాశులు



- సాధారణంగా చూడగలిగే కీటకాలను కనుగొని వాటి విలక్షణమైన ప్రవర్తనలకు ప్రశంసలు అందిస్తాను.
- సాధారణ కీటకాల జీవిత చక్రమును వివరిస్తాను.
- పర్యావరణంలో కీటకాల పాత్రను అర్థం చేసుకుంటాను.

పాఠ్యపుస్తకం యొక్క ప్రత్యేక అంశాలు

రోజువారి జీవితంతో అనుసంధానం

- పరిసరాలను గురించి నేర్చుకోవడం.
- అభ్యాస అనుభవాలను రోజువారీ జీవితంతో జోడించడం.
- సామాజిక మరియు పర్యావరణ అవగాహనను పెంపొందించడం.

21 వ శతాబ్దపు నైపుణ్యాలు

సృజనాత్మకత, పరిశీలన, భావ ప్రకటన మరియు సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలకు ప్రాముఖ్యత ఇవ్వడం.

సమగ్ర వికాసం

జీవన నైపుణ్యాలు, సామాజిక నైపుణ్యాలు మరియు మానసిక వికాసానికి తోడ్పడటం. కృత్యాల ద్వారా శారీరక మరియు కండరాల అభివృద్ధిని ప్రోత్సహించడం

అభ్యాస సహాయకాలు

- సరళమైన మరియు వయసుకు తగిన భాష
- సమగ్ర అభ్యాస పుస్తకం
- సాంకేతిక (అవి)వనరులు.

మూల్యాంకనము మరియు అభ్యసన అభివృద్ధికి తోడ్పడునవి



అభ్యసన ప్రయాణం

సరళ పరిశీలన మరియు కృత్య ఆధారిత ప్రశ్నలు ద్వారా విద్యార్థుల అవగాహనను మూల్యాంకనం చేసి, అభ్యసన అభివృద్ధిని మరియు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన భాగములను కనుగొనుటకు సహాయపడుచున్నది.



నేను నేర్చినవి

విద్యార్థులు నేర్చుకొనిన ముఖ్య అంశములను జ్ఞప్తికి తెచ్చుకొనుటకు, ఆలోచించుటకు సహాయపడుచున్నది. అంతేగాక అభ్యసించిన దానిని పునఃశ్చరణ చేయుటకు సహాయపడుచున్నది.



నేనే చేస్తాను

సరళ శైలి అక్షర కృత్యములు, కార్య ప్రణాళికలు మరియు రోజువారి జీవన కృత్యాల ద్వారా నేర్చుకున్న దానిని ఉపయోగించే అవకాశాలను ఇచ్చి, స్వీయ నమ్మకం మరియు స్వీయ అభ్యసనను పెంపొందించుచున్నది.

ఈ పాఠ్యపుస్తకం విజ్ఞాన శాస్త్రాన్ని దైనందిన జీవితంతో అనుసంధానిస్తూ ఆనందంగా మరియు అర్థవంతంగా నేర్చుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది .అలాగే పిల్లలలో నైతిక విలువలు మరియు నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుంది .ఇది పిల్లలను ఆసక్తి గల అభ్యాసకులుగా మరియు బాధ్యతాయుతమైన సమాజ సభ్యులుగా తీర్చిదిద్దడానికి సహాయపడుతుంది.

విషయ సూచిక

అధ్యాయం - 1 నా సురక్షిత ప్రపంచము



శరీర కదలికలు 81

సురక్షితముగా ఉండుము 95

అధ్యాయం - 2 చిన్న జీవరాశులు

అద్భుతమైన కీటకాలు 115









e-book

i-book

1 నా సురక్షిత ప్రపంచము

శరీర కదలికలు

పరిశీలించి చర్చిద్దాం





ఈ కదలికలలో మీ శరీరము మొత్తం కదులుచున్నదా? లేక కొన్ని భాగాలు మాత్రమే కదులుచున్నవా?



శరీర కదలికలలో మొత్తం శరీరం పాల్గొంటుంది.

చేసి నేర్చుకొందాం

1. మీరు పరిగెత్తినప్పుడు మీ శరీరానికి ఏమి జరుగుతుంది? టిక్ (✓) చేయండి.



నాకు చెమట పడుతుంది. ☐	నా కాళ్లు కదులుతాయి ☐	నాహృదయ స్పందనలను అనుభూతి చెందుతాను ☐
నా చేతులు కదులుతాయి ☐	నేను వేగంగా ఊపిరి పీల్చుకొంటాను ☐	నాకు దాహం వేస్తుంది ☐

శరీరంలోని కొన్ని భాగాలు బాహ్యంగా కనిపిస్తాయి. ఉదాహరణకు చేతులు, కాళ్లు, చర్మము.	శరీరంలో కొన్ని భాగాలు అంతర్గతంగా ఉంటాయి. వాటిని చూడలేము. ఉదాహరణకు గుండె, ఊపిరితిత్తులు, మెదడు.

వివిధ కార్యకలాపాలలో శరీర భాగాలు పాల్గొని మరియు వాటిలో కలుగు మార్పులపై విద్యార్థుల ప్రతిస్పందనలను రాబట్టండి.

2. ఏ భాగం సహాయపడుతుంది.



అ) బంతి కదలికను చూడడానికి ☐	ఇ) బంతిని విసిరి వేయడానికి ☐
ఆ) పరుగుల సంఖ్యను వినడానికి ☐	ఈ) పరుగెత్తడానికి ☐

స్థూల కదలికలు

కృత్య సమయం

రబ్బరు బుగ్గను పైకి విసురుము.



స్థూల కదలికలు అనునవి మనం పరిగెత్తడానికి, నడవడానికి, ఆడుకోవడానికి, దూకడానికి సహాయపడే శరీర కదలికలు.

క్రింది పదాల నిధిని ఉపయోగించి శారీరక కదలికలలో పాల్గొని భాగాల పేర్లను వ్రాయండి.

పదాల నిధి చేతులు, కాళ్లు, భుజాలు, తుంటి కీలు, పాదములు, వీపు.

స్థూల కదలికలు	పాల్గొనే శరీర భాగాలు
సైకిలు నడుపుట	
దూకుట	
ఒక వస్తువును పైకెత్తుట	
గెంతుట	

సూక్ష్మ కదలికలు

కృత్య సమయం

మీ ముఖమును ఉపయోగించి ఎటువంటి కదలికలను చేయగలరు?

ముఖము, అరచేయి, చేతి వ్రేళ్ళు, మరియు కాళ్ళ వ్రేళ్ళు వలన ఏర్పడు చిన్న చిన్న కదలికలను సూక్ష్మ కదలికలు అంటారు. ఉదాహరణకు వ్రాయడం, నవ్వడం, కనుబొమ్మలను పైకెత్తడం మొదలగునవి

ఇవ్వబడిన పదముల నిధి నుండి సూక్ష్మ కదలికలను చేసి వాటికి తగిన పేర్లను ఇవ్వండి.

పదాల నిధి

అల్లడం, కాగితమును నలపడం, చప్పట్లు కొట్టడం, కాగితమును చింపడం, పూసలను కూర్చడం, కనుబొమ్మలను పైకెత్తడం, రంగు వేయడం, చొక్కా బటన్‌ను వేయడం.











మీ వ్రేళ్ళను ఉపయోగించుటలో గల తేడాను గుర్తించగలిగారా?

చేసి నేర్చుకొందాం

1. కాగితపు పుష్పమాల

ఒక కాగితమును చతురస్రాకారంలో కత్తిరించండి.



ప్రతి కాగితపు ముక్కను దాని మధ్య భాగములోపట్టుకొని దారముతో ముడి వేయండి.



3

అన్ని కాగితపు ముక్కలను ఇదేవిధంగా ముడి వేయండి.



ఇప్పుడు మనకు కాగితపు పుష్పమాల తయారవుతుంది.



విద్యార్థులను సమూహముగా ఏర్పడి దీనిని ప్రయత్నించమని చెప్పండి. మీ ఇంటి వద్ద కాగితపు పుష్పమాల తయారు చేయుటకు ప్రయత్నించండి.

2. కాగితపు మనిషి





విద్యార్థులకు కాగితమును వివిధ ఆకృతి మరియు పరిమాణములో మడవడానికి సహాయపడండి. వీటిని ఒక అట్టపై అతికించి ఒక మనిషి ఆకారమును సృష్టించండి.

పరిశీలించండి మరియు చర్చించండి



భారీ వస్తువులను నెట్టుటకు, లాగుటకు మరియు ఎత్తుటకు మనకు బలము తోడ్పడుతుంది.



వస్తువులు క్రిందకు పడకుండా ఉండుటకు మనకు సమతుల్యత తోడ్పడుతుంది.



శరీరంలో వివిధ భాగాలు ఒక్కటిగా పనిచేయుటకు సమన్వయం తోడ్పడుతుంది.



ఒక కృత్యము లేదా పనిని ఎక్కువ సమయం చేయడానికి సామర్థ్యము తోడ్పడుతుంది.

ఈ క్రింది చర్యలను పరిశీలించి వాటిని తగిన పదములతో జత చేయండి.









○ ○ ○ ○

○ ○ ○ ○

సమన్వయం సామర్థ్యము బలము సమతుల్యత

కీళ్ళు

కృత్య సమయం

మీ మోకాలు మరియు చేతిని మడవకుండా ఒక రోబోట్ (యంత్రపు మనిషి) వలె నడవండి. తరువాత సాధారణంగా చేతిని, మోకాలును మడుచుకుంటూ నడవండి. మీరు ఎటువంటి తేడాను గమనించితిరి?



విద్యార్థులు రోబోట్ (యంత్రపు మనిషి) వలె నడవడానికి మార్గదర్శకత్వం వహించండి.

పరిశీలించండి మరియు చర్చించండి

మన శరీరం కదలడానికి ఎముకలు, కండరాలు మరియు కీళ్ళు ఒకదానికొకటి కలిసి పని చేస్తాయి.





రెండు ఎముకలు కలిసే ప్రదేశమును కీలు అంటారు.

మన శరీరంలో అనేక కీళ్ళు కలవు. అవి భుజము, మెడ, మణికట్టు, మోకాలు, చీలమండ, తుంటి కీలు, వీపు, చేతి వ్రేళ్ళు మరియు కాలి వ్రేళ్ళు.

ఎముకలు, కండరాలు మరియు కీళ్ళు శరీరాన్ని వంచడానికి మరియు కదల్చడానికి తోడ్పడుతాయని తెలియజేయండి.

కృత్య సమయం

క్రింది వాటిని ఉపయోగించి ఒక కదలికను ప్రదర్శించండి.

- మోకాలి కీలు
- మోచేతి కీలు
- భుజపు కీలు

అన్ని కీళ్ళు ఒకే విధంగా కదిలాయా



విద్యార్థులను ఇదేవిధంగా ఇతర కీళ్ళను ఉపయోగించి కొన్ని కదలికలు చేయమని చెప్పండి.

చేద్దాం మరియు నేర్చుకొందాం

1. క్రింద ఇవ్వబడిన ఒక్కొక్క చర్యకు ఉపయోగించబడు కీళ్ళను వృత్తము ద్వారా గుర్తించండి.

నేలపైనున్న పుస్తకమును పైకి తీయడం	పుస్తకంలోని పేజీని మార్చడం	మెట్లను ఎక్కడం
		



మీ స్నేహితునితో పై పరిశీలనలను సరి చూసుకోండి.
మీరు ఇరువురు ఒకే రకమైన కీలును గుర్తించితిరా?

2. ఇవ్వబడిన రేఖీయ చిత్ర పటములను (స్టిక్ ఫిగర్స్) గీయండి.





మీ చుట్టూ ఉన్న వ్యక్తులు వస్తువులను ఏ విధంగా కదిలిస్తున్నారో పరిశీలించి ఈ కదలికకు వారు ఏ కీలును ఉపయోగించారో ఆలోచించండి

కృత్యములో ఉపయోగించబడు కీళ్ళను గురించి విద్యార్థులు సమూహంగా ఏర్పడి చర్చించమని చెప్పండి.

కృత్య సమయం

మన కీళ్ళు ఎలా కదులుతాయి?



భుజపు కీలు

- చేతిని పైకి ఎత్తడానికి
- చేతిని కిందికి దించడానికి
- చేతిని ప్రక్కకు తిప్పడానికి తోడ్పడుతుంది



తుంటికీలు

- కాలును పైకి ఎత్తడానికి
- కాలును క్రిందికి దించడానికి
- కాలును పక్కకు తిప్పడానికి తోడ్పడుతుంది

ఈ చర్యలను తల, వీపు, మణికట్టు మరియు చీలమండతో పునరావృతం చేయండి.



మోచేతి కీలు



- మోచేతిని వంచడానికి
- మోచేతిని చాచడానికి
- మోకాలిని వంచడానికి
- కాలును చాచడానికి తోడ్పడతాయి



మోకాలి కీలు



విద్యార్థులను పై చర్యలు చేయడానికి ప్రోత్సహించి వారిని కీళ్ళ యొక్క వివిధ రకముల కదలికలను గురించి తెలుసుకొనేలా చేయాలి.

- మనము మెడ, భుజము, చీలమండ, మణికట్టు, తుంటి మరియు వీపునందుగల కీళ్ళను పైకి క్రిందకు ప్రక్కలకు కద లించుటకు కాక భ్రమణము కూడా చెందించగలము.
- మోచేయు మరియు మోకాలి కీళ్ళను వంచుట మరియు చాచుట చేయగలము.

చేద్దాం మరియు నేర్చుకొందాం

1. ఒక్కొక్క కీలు ఏ విధంగా కదులుతుందో వ్రాయండి.

పదాల నిధి	తుంటి, మెడ, భుజము, వీపు, మోకాలు, మనికట్టు, చీలమండ, మోచేయి

కదలికలు	కీలు
పైకి క్రిందికి ప్రక్కలకు మరియు భ్రమణం	మెడ _____ _____ _____ _____ _____ _____
వంచుట మరియు చాచుట	_____ _____

నడుము









2. కీళ్ళను పేర్కొనుము.





మీ చూపుడు వేలును వంచడం తిప్పడం మరియు వేలుతో ఒక వస్తువును చూపడం వంటి కదలికలను చేయడానికి ప్రయత్నించండి ఇందులో రెండు కదలికలకు మధ్య ఏవేని తేడా కలదా

అనుచిత స్థితి / అనుచిత భంగిమ

పరిశీలిద్దాం మరియు చర్చిద్దాం

నిలబడుట



✗ ✓

నడుచుట



✓ ✗

కూర్చొనుట



✓ ✗

ఎత్తుట



✓ ✗

అనుచిత స్థితి మన శరీరానికి హాయిని అందిస్తుంది.

ఇది కూర్చొనుట, నిలబడుట మరియు కదులుటను సులభతరం చేస్తుంది.

ఇది మన కీళ్ళ కదలికలో క్రమతకు తోడ్పడుతుంది.



ఒక నిటారైన భంగిమ నడుము నొప్పిని నివారిస్తుంది.

సరైన భంగిమకు (✓) గుర్తును సరికాని భంగిమకు (✗) గుర్తును గుర్తించండి.



అభ్యసన ప్రయాణం

1. క్రింది చర్యలలో తోడ్పడు కీళ్ళను పేర్కొనుము.





2. క్రింద ఇవ్వబడిన చర్యలు స్థూల కదలిక లేక సూక్ష్మ కదలిక వ్రాయండి.









3. క్రింది చర్యలలో తోడ్పడు కీళ్ళను పేర్కొనుము.

చర్యలు	కీళ్ళు
నేలను ఊడ్చుట	
పాత్రను కడుగుట	
విద్యుత్ ఫంకా బొత్తమును వేయుట	

4. ఈ క్రింది భాగంలోని కీళ్ళను పటంలో గుర్తించండి.

మోకాలు, మోచేయి, భుజము, మణికట్టు, మెడ, తుంటి, చీలమండ



5. నేల నుండి ఒక సంచిని పైకెత్తడానికి సరైన మార్గం సూచించండి.



నేను ఏమి నేర్చుకున్నాను

- నేను వస్తువుల సూక్ష్మ కదలికలను వ్యత్యాసపరచగలను.
- నేను నా శరీరంలోని వివిధ రకాల కీళ్ళను పేర్కొనగలను.
- నేను వేర్వేరు కీళ్ళ కదిలికలను కనుగొనగలను.
- నేను అనుచిత భంగిమ విషయాలను పాటిస్తాను.

సురక్షితముగా ఉండుము

పరిశీలిద్దాం మరియు చర్చిద్దాం

మల్లి మరియు తన తల్లి ఒక వేడుకకు హాజరయ్యారు.













కృత్య సమయం

భద్రతా సోపానాలు!



ఇచ్చట ప్రారంభించండి

ఏడుస్తూ అటూ ఇటూ తిరగవద్దు ఒకే ప్రదేశంలో ఉండండి.

పోలీసు అధికారిని చూడండి.



చూసిన యెడల

చూడని యెడల



మీకు సమీపములోని పెద్దలను సంప్రదించండి



మీ తల్లిదండ్రుల / సంరక్షకుని చరవాణి నంబర్‌ను గుర్తుకు తెచ్చుకోండి.

గుర్తుకు తెచ్చుకొన్న యెడల

గుర్తుకు తెచ్చుకోని యెడల

మీ తల్లిదండ్రులకు ఫోన్ చేయమని అతడిని / ఆమెను అడగండి.

వారు ఫోనుకు బదులు ఇచ్చిన యెడల

ఫోనుకు బదులు ఇవ్వని యెడల



సహాయక చరవాణి సంఖ్య 1098 లేదా 14417 కు ఫిర్యాదు చేయమని చెప్పండి.





మీరు ఎక్కడ ఉన్నారో వారికి తెలపండి.



ఈ భద్రత సోపానములను మరింతగా తెలుసుకొనుటకు విద్యార్థులను ఒక నాటిక వలె ప్రదర్శించమని చెప్పండి.

ఈ సహాయక చరవాణి సంఖ్యలు 1098/14417 కు అనవసరంగా కాల్ చేయకూడదని చెప్పండి.

ఈ ప్రదేశాలలో మనము చాలా జాగ్రత్తగా ఉండవలెను.



సముద్రతీర ప్రాంతము



రైలు నిలయము

మరికొన్ని ప్రదేశాలను పేర్కొనండి.

బస్సు నిలయము, _____

_____,

_____,

_____.

తక్కువ మంది ప్రజలు గల ప్రదేశాలకు వెళ్లడం లేదా ప్రజలు లేని ప్రదేశాలకు వెళ్లడం సురక్షితమైనదా?



చేసి అభ్యసిద్దాం

1. మీ ఇల్లు మరియు పాఠశాల చిరునామాను వ్రాయండి.

ఇంటి చిరునామా

విద్యార్థి పేరు : _____

తల్లిదండ్రులు / సంరక్షకుని పేరు : _____

ఇంటి సంఖ్య, వీధి పేరు : _____

గ్రామము / పట్టణము : _____

జిల్లా: _____ పిన్ కోడ్: _____

తల్లిదండ్రులు లేదా సంరక్షకుని చరవాణి సంఖ్య: _____ _____

పాఠశాల చిరునామా

విద్యార్థి పేరు : _____

తరగతి, విభాగము : _____

పాఠశాల : _____

గ్రామము / పట్టణము : _____

జిల్లా: _____ పిన్ కోడ్: _____

ప్రధానోపాధ్యాయుని చరవాణి సంఖ్య : _____

తరగతి ఉపాధ్యాయుని చరవాణి సంఖ్య: _____

2. మీ ఇల్లు మరియు పాఠశాల చిరునామాతో రెండు గుర్తింపు అట్టలను తయారు చేయండి.

- ఒక అట్టను పుస్తకముల సంచిలో ఉంచండి.
- రెండవ అట్ట ముక్కను మీరు వెళ్లే ప్రదేశాలకు తీసుకెళ్లండి.

3. చర్చించండి.







తల్లితండ్రుల / సంరక్షకుని చరవాణి సంఖ్య | ఇంటి చిరునామా | పాఠశాల చిరునామా | నమ్మకమైన పెద్దలు | విద్యార్థుల కొరకు కేటాయించబడిన ఉచిత సహాయక చరవాణి సంఖ్య

- ఒక  ను నల్లబల్లపై గీయండి.
- విద్యార్థులను దానిపై వారి చేతులను ఉంచి పై విషయాన్ని ఒకరి తరువాత మరొకరిని చర్చించమని చెప్పండి.

విభిన్న సంఘటనలు! విభిన్న భావాలు!



పరిశీలిద్దాం మరియు చర్చిద్దాం



- ఒక వేడుకలో మలర్ తప్పిపోయినప్పుడు ఆమె ఎటువంటి అనుభూతి చెందినది?
- ఆమె ఒకరిని సహాయం అడిగినప్పుడు ఎటువంటి భావాలకు లోనైనది?
- ఆమె తన తల్లిని కనుగొన్న వెంటనే తన భావోద్వేగంలోని మార్పును వివరించండి.

కొన్ని అనుభూతులు


ధైర్యం


ఆనందం


విచారం


భయం


ఆశ్చర్యం

మనం ముఖ కవళికలచే మన భావాలను వ్యక్త పరచవచ్చు


సిగ్గు


సందిగ్ధం


అపరాధం


కోపం

ఒకే సమయంలో మనము అనేక రకాల అనుభూతులను కలిగి ఉంటాము.

ఈ పాఠ్య భాగంలో మొదటి పుట్టలోని పటమును ఒకసారి గమనించండి. మలర్ సందిగ్ధంలో భయపడిందని కానీ సహాయం అడిగిందని నొక్కి వక్కాణించండి.

చేద్దాం మరియు నేర్చుకొందాం

ఒకే సమయంలో మనము అనేక రకాల అనుభూతులను కలిగి ఉంటాము.






వివిధ పరిస్థితులలో మలర్ యొక్క భావాలను పరిశీలించి మరియు చర్చించమని విద్యార్థులను ప్రేరేపించండి.

ఇవ్వబడిన పదాలతో తగిన భావాలను జత చేయండి.









ధైర్యం

సంతోషం

విచారం

సందిగ్ధం

అపరాధం

సిగ్గు

భయం

మాటలు లేని భావాలు / అనుభూతులు

కృత్య సమయం

మీరు మీ అనుభూతులను / భావాలను మాటలు లేకుండా వ్యక్తపరచగలరా?



1. వివిధ రకములైన అనుభూతులను ఒక్కొక్కరుగా మీ హవభావాలతో ప్రదర్శించండి.

హావభావ ప్రదర్శనలో చూపిన అనుభూతి
పేరును విద్యార్థులను గుర్తించమని చెప్పండి.

ఈ అనుభూతిని మీరు ఎలా కనుగొన్నారు?



వ్యక్తులు మాట్లాడక పోయినను
హావభావాల ద్వారా వారి అనుభూతిని మేము గుర్తించగలము.
మా శరీరంలోని అనుభూతిని మేము అనుభవించగలము.
ఉదాహరణకు మేము భయపడినపుడు చెమట పడుతుంది.

2. మలర్ హావభావాలను మూగ భాషలో ప్రదర్శించండి.







3 మలర్ చెప్పినట్లు క్రింది ఆటను ఆడండి.

ఒక విద్యార్థి అనుభూతికి పేరును తెలుపవలెను. మరొక విద్యార్థి మూగ భాషతో హావభావాలను వ్యక్తపరచాలి.

ఉదాహరణ: కోపము అని మలర్ చెబుతుంది. విచారం అని మలర్ చెబుతుంది.

మలర్ యొక్క స్పష్టత

పరిశీలిద్దాం మరియు చర్చిద్దాం



నా చుట్టూ గల వివిధ రకముల ప్రజలు

ఇద్దరు కుటుంబ సభ్యుల పేర్లు : _____, _____

ఇద్దరూ స్నేహితుల పేర్లు : _____, _____

ఇద్దరూ పొరుగు వారి పేర్లు : _____, _____

ఇద్దరూ బంధువుల పేర్లు : _____, _____

బాగా తెలిసిన ఇద్దరు వ్యక్తుల పేరు : కూరగాయలను అమ్మేవారు, _____

పరిశీలిద్దాం మరియు చర్చిద్దాం

ఇల్లు, పాఠశాల మరియు నా పరిసరముల చుట్టూ నేను కలిసే వ్యక్తులు ఎవరు? నమ్మకమైన పెద్దవారు ఎవరు?

మనకు అనేకమంది వ్యక్తులు తెలుసు.

మేము కుటుంబ సభ్యులకు కలిసి జీవిస్తున్నాము.



మనము మన బంధువులను, పొరుగు వారిని గుర్తిస్తాము మరియు వారి పేర్లు తెలుసు – **తెలిసిన వ్యక్తులు**



మనకు స్నేహితులు కలరు.



మనము కొంతమందిని గుర్తుపడతాము కానీ వారి పేర్లు తెలియవు. దుకాణాదారుడు, ఆటో డ్రైవర్ – **పరిచయమైన వ్యక్తులు**



మనకు తెలియని వ్యక్తులను క్రొత్తవారు / అపరిచితులు అంటారు



వివిధ రకముల స్పర్శలు

- ప్రేమ, అభిమానం చూపుటకు కొన్ని స్పర్శలను ఉపయోగిస్తారు.
- మనకు సహాయపడడానికి కొన్ని స్పర్శలను ఉపయోగిస్తారు.
- మనము అనారోగ్యంతో ఉన్నప్పుడు కొన్ని స్పర్శలను మనల్ని ఓదారుస్తాయి.
- కొన్ని స్పర్శలు అసౌకర్యంగా మరియు భద్రతా రహితంగా ఉంటాయి.

చేద్దాం మరియు నేర్చుకొందాం

క్రింద ఇవ్వబడిన పటములోని వివిధ రకాల స్పర్శలను కనుగొని వాటికి తగిన నక్షత్రాలతో రంగులను నింపండి.

- ప్రేమ, అభిమానమును తెలిపే స్పర్శ
- సహాయం చేయు స్పర్శ
- వైద్య సంబంధ స్పర్శ
- అసౌకర్యమైన మరియు భద్రత రాహిత్య స్పర్శ



క్రింది వానిలో మనము

- ఏదో ఒక అనుభూతిని పొంది ఉంటాము.



- ఏదో ఒక స్పర్శను అనుభవించి ఉంటాము.



- కుటుంబం, స్నేహితులు, తెలిసిన వ్యక్తులు, పరిచయ వ్యక్తులు, అపరిచితులు ఏదో ఒక రకమైన వ్యక్తులను కలిసి ఉంటాము.

అసౌకర్యం కానీ అవసరం!

మలర్‌కు వేసిన టీకా

కొన్ని స్పర్శలు అసౌకర్యంగానూ మరియు నొప్పిని కలిగించినప్పటికీ అవి మనకు అవసరమవుతుంది. మలర్‌కు వేసిన టీకా దీనికి ఒక ఉదాహరణంగా భావించవచ్చు.



అసౌకర్య మరియు భద్రతా రహిత స్పర్శలు

ప్రియా చర్య



తోయడం, లాగడం మరియు గిల్లడం వంటి భద్రతారాహిత్య స్పర్శలను నివారించడం ఉత్తమం.

బాలు యొక్క అనుభవం

కొన్ని స్పర్శలు సురక్షిత స్పర్శలుగా ప్రారంభమవుతాయి.
తరువాత అవి నెమ్మదిగా అసౌకర్యంగా మరియు భద్రతా రహితంగా మారుతాయి.

బాలు వాళ్ళ మామ తనకు నాట్యం ఎలా చేయాలో నేర్పించాడు.



కొంత సమయం తరువాత తన మామయ్య తనను తాకుతున్న తీరు బాలుకి నచ్చలేదు.



ఒక స్పర్శమనకు ఎలా అనిపిస్తుందో తెలుసుకొంటే అది మనల్ని సురక్షితంగా ఉంచుకొనుటకు తోడ్పడుతుంది.

అనుభూతిని గుర్తించండి.
మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి.
ఇది సౌకర్యవంతమైన స్పర్శయేనా?
ఇది సురక్షితమైన స్పర్శకానిచో
ఒక విశ్వసనీయ వ్యక్తిని సహాయం అడగండి.

మాలతికి కలిగిన సందిగ్ధం

పరిశీలిద్దాం మరియు చర్చిద్దాం



కవిత యొక్క కథ

కవిత చురుకైన అమ్మాయి. అమె కుటుంబ స్నేహితుడు కవితకు గణితమును నేర్పించాడు.



ఒకరోజు అతడు కవిత జననాంగములను తాకాడు. కవిత సందిగ్ధ స్థితికి లోనైనది.



ఈ స్పర్శ కొనసాగడంచే కవిత బాధకు మరియు భయాందోళనకు గురైనది.



మీ లోదుస్తులచే కప్పబడియుండు భాగాలనే జననాంగాలు అంటారు, అని వివరించండి.



మీ శరీరము మీకు సంబంధించినది. మిమ్మల్ని మీరు సురక్షితంగా కాపాడుకోవాలి.

అసౌకర్యకరమైన మరియు భద్రత రాహిత్య స్పర్శలు ఎదురైనప్పుడు మీరు ఏమి చేయాలి?



1. వద్దు అని గట్టిగా చెప్పండి.



2. వెంటనే దూరంగా వెళ్ళండి.



3. నమ్మకమైన పెద్దలతో మాట్లాడండి.

స్పర్శకు సంబంధించిన నియమాలు

ఎవరు చేయకూడనివి

- నీ జననాంగాలను తాకడం.
- మిమ్మల్ని శుభ్రంగా ఉంచుకోవడం మరియు వైద్య సంబంధిత కారణాలకు తప్ప వేరే ఏ ఇతర కారణాలకు జననాంగాలను చూపించమని అడగడం.



ఎవరు చేయకూడనివి

- ఇతరుల జననాంగాలను తాకమని మిమ్మల్ని అడగడం.
- వారి జననాంగాలను మీకు చూపడం.
- జననాంగాల చిత్రపటములను మీకు చూపడం.

నమ్మదగిన పెద్దవారు

మీ పట్ల శ్రద్ధ వహించి మీకు సహాయం అవసరమైనప్పుడు అండగా నిలబడే వారిని నమ్మదగిన వ్యక్తులుగా పరిగణించవచ్చు. మీరు మీ అనుభూతులను వారితో పంచుకోవచ్చు.

విద్యార్థులను స్పష్టత సంబంధించిన నియమములను అభ్యసించమని చెప్పి దానిని ఒక నాటకం వలె ప్రదర్శించమని చెప్పండి. భద్రతా రాహిత్యమైన స్పర్శ బాలురకు కూడా ఏర్పడవచ్చునని తెలపండి.

మీరు భద్రతా రాహిత్య అనుభూతిని పొందినప్పుడు,
మీకు భద్రత రాహిత్య స్పర్శ ఎదురైనప్పుడు,
వద్దు అని గట్టిగా అరవండి.
దూరంగా వెళ్లండి / దూరంగా పారిపోండి.
మీకు సహాయం చేయగల నమ్మకమైన పెద్దవారితో చెప్పండి. లేదా
1098/14417 కి కాల్ చేయండి.



చేసి అభ్యసిద్దాం

మీ చేతి బాహ్య రేఖాచిత్రమును గీచి మీకు నమ్మకమైన వ్యక్తుల పేర్లను తెలపండి. వారి గురించి ఒకటి లేదా రెండు పంక్తులలో వ్రాయండి.



పాట పాడుదాం



సంరక్షణా గేయం

స్పర్శ సరైనది కాదు అనిపిస్తే,
వద్దు, వద్దు, వద్దు, వద్దు అని చెప్పండి.

స్పర్శ సరైనది కాదు అనిపిస్తే,
దూరంగా వెళ్ళండి, దూరంగా వెళ్ళండి.

మీకు నమ్మకమైన వ్యక్తితో చెప్పండి.
మీరు ఏమి అనుభూతి పొందారో చెప్పండి.
మీకు నిశ్చయముగా అనిపించకపోయిననూ,
మీకు ఏమి భావము కలుగుతుందో చెప్పండి.

మీకు సహాయం అవసరమైనపుడు,
1098 కి కాల్ చేయండి **14417** కి కాల్ చేయండి.
మీకు సహాయం అవసరమైనపుడు,
వారు వింటారు, వారు వింటారు.

రహస్యం

పరిశీలిద్దాం చర్చిద్దాం

ఏ విషయాన్ని రహస్యంగా ఉంచాలి?



వనిత తన స్నేహితురాలి పుట్టినరోజు కానుకగా ఒక బహుమతి తెచ్చింది. దీనిని రహస్యంగా ఉంచవచ్చా?



కవిత బంధువు తన జననాంగమును తాకి ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకూడదని తెలిపెను. దీనిని కవిత రహస్యంగా ఉంచవచ్చా?

ఒక విషయం లేదా సంఘటన భద్రతా రాహిత్యంగా ఉంటే దానిని రహస్యంగా ఉంచకండి నమ్మకమైన వ్యక్తికి తెలపండి.

వివిధ ఉదాహరణలను ఉపయోగించి ఏయే అంశాలను రహస్యంగా ఉంచాలి, ఏయే అంశాలను రహస్యంగా ఉంచకూడదు అని విద్యార్థులతో చర్చించండి.

మీకు భయము విచారంతో ఎవరి సహాయమైనా అవసరమైనప్పుడు



1098 అనగా ఏమి?
14417 అనగా ఏమి?



ఇవి రెండూ పిల్లల రక్షణ సేవలు



1098/14417
కు ఎప్పుడు కాల్ చేయవచ్చు



పిల్లలు దారి తప్పినప్పుడు లేక
కనబడకపోయినపుడు

1098/14417
ఎటువంటి సహాయమును అందిస్తాయి?



ఈ సేవ ద్వారా పిల్లలను సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు.
అవసరమైన ఎడల వైద్య సహాయం అందిస్తారు.



పిల్లలను తల్లిదండ్రులతో మరలా కలిపేందుకు
సహాయపడతారు.

పరిశీలిద్దాం చర్చిద్దాం

మాలతి క్రికెట్ ఆటను ఆడాలనుకొంటుంది.









అబ్బాయిలు లేదా అమ్మాయిలు – మనం ఒకరినొకరు గౌరవించుకొందాం.

ఇచ్చిన చర్యలు గౌరవప్రదమైనవో కావో నిర్ణయించి వ్రాయండి.

1. మాట్లాడడానికి చేతిని పైకి ఎత్తడం
2. మీ వంతు కొరకు వేచి ఉండకపోవడం
3. అందరితో మర్యాదగా మాట్లాడడం
4. ఇతరులు చెప్పేది వినడం
5. ఇతరులపై వస్తువులను విసరడం
6. ఇతరులను అడగకుండా వారి వస్తువులను ఉపయోగించడం

గౌరవప్రదమైనవి	అగౌరవప్రదమైనది

అభ్యసన తనిఖీ

1. క్రింది చిత్రాలను చూసి మీరు దారి తప్పిపోయినప్పుడు ఏమి చేయాలో ఆలోచించండి. సరైన చర్యలకు (✓) గుర్తు వేయండి.



ప్రశాంతంగా ఒకేచోట ఉండండి. ☐



మీ తల్లిదండ్రుల కొరకు వెతుకుచూ ప్రతి చోటకు పరిగెత్తండి. ☐



సహాయం కొరకు రక్షకభటులను లేదా సెక్యూరిటీ గార్డును ఆశ్రయించండి. ☐



సహాయం అందించే ఒక అపరిచితునితో వెళ్ళండి. ☐



మీ తల్లిదండ్రులు/ సంరక్షకుని చరవాణి సంఖ్యను మీరు విశ్వసించే పెద్దవారికి చెప్పండి. ☐

2. సహాయం అడగడానికి మీరు చెప్పే ఒక విషయాన్ని వ్రాయండి.

_____

_____

3. ఒక భద్రతా రాహిత్య స్పర్శ జరిగినప్పుడు మీరు ఏమి చేస్తారు? సోపానములను సరైన క్రమ సంఖ్యలతో సూచించండి.



విశ్వసనీయ పెద్దవారిని సహాయం కొరకు అడగండి. లేదా
1098/14417 - కు కాల్ చేయండి. ☐



బిగ్గరగా వద్దు అని చెప్పండి. ☐



వెంటనే దూరంగా పారిపోండి. ☐

4. క్రింది చిత్రాలను చూసి అవి భద్రతా సహితం లేక భద్రతా రహితం అని వ్రాయండి.



కుటుంబ సభ్యుడిని కౌగిలించుకోవడం



తల్లిదండ్రుల సమక్షంలో వైద్యుడు మిమ్మల్ని పరీక్షించడం



ఎవరైనా మిమ్మల్ని కొట్టడం లేదా నెట్టడం



మీ జననాంగాలను ఎవరైనా తాకడం



మీ స్నేహితులు మీతో హాయ్ - హాయ్ అని చేతులు పైకెత్తి కలపడం

---

5. పరిస్థితికి తగిన భావనను జత చేయండి.



సంతోషం



భయం

నేను నా స్నేహితులతో ఆడుకొంటాను

నన్ను కొందరు తిడుతున్నారు

నేను నా తల్లిదండ్రులను కనుగొనలేక పోయాను

నా బొమ్మ ఎగిరిపోయినది



కోపం



విచారం

6. మీరు సహాయం కోరు వ్యక్తులకు (✓) చేయండి.



అమ్మ ☐



నాన్న ☐



రహదారిపై గల అపరిచితుడు ☐



ఉపాధ్యాయుడు ☐



రక్షకభటుడు ☐

7. మీరు మాట్లాడే ఇద్దరు విశ్వసనీయ వ్యక్తుల పేర్లను వ్రాయండి.

అ _____ ఆ _____



నేను ఏమి నేర్చుకొన్నాను

- సురక్షిత మరియు అసురక్షిత స్పర్శను గుర్తిస్తాను. ☆
- నాకు స్పర్శ నియమాలు తెలుసు మరియు అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించడానికి నాకు ఆత్మవిశ్వాసం ఉన్నది. ☆
- నాకు అవసరమైనప్పుడు నేను విశ్వసించే వ్యక్తిని గుర్తించి అతని వద్ద సహాయం కోరుతాను. ☆
- నాకు భద్రతా రాహిత్యం కలిగినప్పుడు ఫోన్ చేయవలసిన ఉచిత సహాయక నంబర్లు నాకు తెలుసు. ☆

నేను చేయగలను

1. క్రింది వాటిని వర్గీకరించండి.

నవ్వడం	సైకిల్ తొక్కడం	దారం చొప్పించడం	పరిగెత్తడం	వ్రాయడం	నాట్యం చేయడం

స్థూల కదలిక	సూక్ష్మ కదలిక

పదాల నిధి భుజపు కీలు, మోకాలు, మెడ కీలు, మోచేతి కీలు, తుంటి కీలు

2. పదాల నిధిని ఉపయోగించి సరైన కీలును పేర్కొనండి.



3. పదాల నిధిని ఉపయోగించి ఖాళీలను పూరించుము.

అ) మీ కాలును వంచుటకు _____ మరియు _____ తోడ్పడుతుంది.

ఆ) మీ చేయి అన్ని దిశలలో కదలడానికి _____ తోడ్పడుతుంది.

ఇ) మీ తలను కదల్చడానికి _____ తోడ్పడుతుంది.

4. సరియైన భంగిమకు (✓) గుర్తును, సరికాని భంగిమకు (×) గుర్తును వేయండి.


☐


☐


☐


☐

5. సురక్షితమైన స్పర్శకు పచ్చరంగును, అసురక్షితమైన స్పర్శకు ఎరుపురంగును వేయండి.


☐



☐


☐


☐

6. మౌఖిక ప్రశ్నలు

అ. మీరు చేయగలిగిన ఏవైనా రెండు సూక్ష్మ కదలికలను పేర్కొనండి.

ఆ. మిమ్మల్ని ఎవరైనా భద్రతా రహిత్యంగా తాకిన యెడల మీరేమి చేస్తారు?

7. ప్రాజెక్టు

అ. ఒక పేజీ మధ్యలో మీ రేఖీయ చిత్రపటం గీచి మీ చుట్టూ మీరు విశ్వసించు వ్యక్తుల చిత్రమును గీయండి.

ఆ. వారి గురించి వ్రాయండి.

2 చిన్న జీవరాశులు అద్భుతమైన కీటకాలు

ఆ రోజు పాఠశాలకు సెలవు. వల్లి మరియు ముకుంద తమ తోటలో గల చిన్న చిన్న జీవులను గమనిస్తున్నారు.

వల్లి: ఈ సీతాకోకచిలుకలు ఎంత అందంగా ఉన్నాయో కదా!

ముకుంద: అవును! మరి సీతాకోకచిలుకలకు రంగురంగుల రెక్కలు ఎందుకుంటాయి?

ముకుంద వల్లితో కలిసి మనము ఈ చిన్న జీవరాశుల ప్రపంచాన్ని అన్వేషిద్దామా?

పరిశీలిద్దాం చర్చిద్దాం

మన చుట్టూ అనేక రకాలైన కీటకాలు ఉన్నాయి. మీరు గమనించి అంశాలను చర్చించండి.

క్రియాశీలక చీమలు

పరిశీలిద్దాం చర్చిద్దాం

చీమలు ఒకదానికొకటి కలిసి ఎలా జీవిస్తాయి? మరియు ఎలా పనిచేస్తాయి?



చీమలు నేల క్రింది భాగంలో గూళ్లు కట్టుకుంటాయి మరియు అవి చెట్లు బెరడు లోపల కూడా నివసిస్తాయి.

చీమలు తరచుగా తమ ఆహారాన్ని వెతుక్కుంటూ ఒక బృందంగా, వరుసగా కదులుతాయి.

చీమలు తీపి పదార్థాలు, విత్తనాలు, చిన్న కీటకాలు మరియు ఆహారపు ముక్కలను తింటాయి.

మగ చీమ

కార్మిక లేదా కూలీ చీమలు

రాణి చీమ

ఒక చీమ తన బరువుకు సుమారు 10 నుంచి 50 రెట్లు బరువున్న వస్తువులను మోయగలదు.

చీమలలో మూడు రకాలు కలవు. అవి మగ చీమ రాణి చీమ మరియు కూలి చీమ.

చీమలు ఒకదానికొకటి కలిసి జీవించే సమూహాలను కాలనీలు అంటారు. ఇవి బృందంగా కలిసి పనిచేయడానికి ఇష్టపడతాయి. ఇవి కష్టపడి పనిచేస్తాయి.

చీమలు నేలను శుభ్రంగా మరియు సారవంతంగా ఉంచుటకు తోడ్పడుతాయి.

చేద్దాం పరిశీలిద్దాం





వళ్ళి, ముకుంద, అమీర్ మరియు డేవిడ్ భూతద్దమును ఉపయోగించి చీమలను పరిశీలిస్తున్నారు.

1. ఒక నీటి బిందువును ఉపయోగించి ప్రక్కన చెప్పినట్లు ఒక కటకం తయారు చేయండి.
2. దీనిని చీమలను చూడడానికి ఉపయోగించండి.
3. మీ పరిశీలనను నమోదు చేసి చర్చించండి.



విద్యార్థులకు నీటి బిందువుతో కటకాన్ని చేయడానికి సహాయం చేయండి.





పదాల నిధిని ఉపయోగించి క్రింది ఖాళీలను పూరించండి.

1. చీమలలోని మూడు రకాలు _____, _____ మరియు _____ .
2. చీమలు కలిసి జీవించే సమూహాలను _____ అంటారు.
3. చీమలు నేల క్రింద మరియు _____ లోపల నివసిస్తాయి.
4. చీమలు _____ ను వెదకుతూ వరుసలో కదులుతాయి.
5. చీమలు _____, _____ మరియు ఆహారపు ముక్కలను తింటాయి.

ప్రకృతి సౌందర్యం – సీతాకోకచిలుక

వల్లి మరియు ముకుంద తమ స్నేహితులతో కలిసి తిరుచ్చిలోని శ్రీరంగం నందు గల సీతాకోకచిలుకల ఉద్యానవనమును సందర్శించడానికి వెళ్లారు. ఈ ఉద్యానవనం అంతటా పుష్పములు మరియు సీతాకోకచిలుకలుచే నిండి ఉన్నది.



పరిశీలిద్దాం చర్చిద్దాం



చేసి నేర్చుకొందాం

కాగితంతో సీతాకోకచిలుకను చేయండి.



- సీతాకోకచిలుకలు మొక్కకు ఏ విధంగా స్నేహభావంతో తోడ్పడుతాయో చర్చించండి.
- కాగితపు సీతాకోకచిలుకను తయారు చేయుటలో విద్యార్థులకు సహాయం చేయండి.

సీతాకోకచిలుక మిమిక్రీ (అనుకరణ) – అనుకరణ యుక్తి

కొన్ని సీతాకోకచిలుకలు ఇతర సీతాకోకచిలుకల రంగులను అనుకరిస్తాయి. దీనినే మిమిక్రీ అంటారు. ఒక హాని చేయని సీతాకోకచిలుక ముదురు వర్ణ విషపూరిత సీతాకోకచిలుక రంగును ఆపాదించుకొంటుంది. పక్షులు ఇటువంటి సీతాకోకచిలుకలను చూసి అవి విషపూరిత సీతాకోకచిలుకలు అని భావిస్తాయి. కనుక పక్షులు ఈ సీతాకోకచిలుకలను వాటి ఎరగా (ఆహారంగా) తీసుకోవు. ఈ విధంగా సీతాకోకచిలుకలు సురక్షితంగా ఉంటాయి.



విషపూరిత
సీతాకోకచిలుక



హాని చేయని
సీతాకోకచిలుక



అనుకరణ
సీతాకోకచిలుక



చేసి నేర్చుకొందాం

సీతాకోకచిలుక ఒక ఎగరగలిగే కీటకం. దీనికి రెండు జతల రెక్కలు ఉంటాయి. వెనుక వైపు గల రెక్కలు ముందువైపు గల రెక్కల కన్నా చిన్నవిగా ఉంటాయి. ఈ రెక్కలు చాలా పలుచగా పొలుసులను కలిగి ఉంటాయి. సీతాకోకచిలుకకు ఈ పొలుసులు రంగులనందిస్తాయి.

1. పటమును గీసి రంగు వేయండి



2. పత్రములతో సీతాకోకచిలుకను తయారు చేయండి

పత్రములతో సీతాకోకచిలుకను తయారు చేయుటకు విద్యార్థులకు సహాయం చేయండి



3. పదాల నిధిని ఉపయోగించి క్రింది ఖాళీలను పూరించండి

అ) సీతాకోకచిలుకలకు _____ రెక్కలు ఉంటాయి.

ఆ) ముందువైపు రెక్కలు _____ కన్నా పెద్దవి.

ఇ) సీతాకోకచిలుకలకు _____ రంగులు అందిస్తాయి.

ఈ) కొన్ని సీతాకోకచిలుకలు ఎరగా మారడాన్ని నివారించుటకు _____ చేస్తాయి.



తేనెటీగల కష్టపడి పనిచేసే తత్వం

పరిశీలిద్దాం చర్చిద్దాం



తేనెటీగలు చిన్న కీటకాలు

ఇవి అనేక గదులు గల తేనె పట్టులో నివసిస్తాయి



ఇవి తేనెను ఉత్పత్తి చేస్తాయి

ఒక తేనెటీగ కేవలం ఒక చుక్క తేనెను తయారు చేయడానికి సుమారు 50 నుండి 100 పుష్పములను సందర్శించి వాటి నుండి మకరందాన్ని సేకరిస్తాయి.



అట్టముక్కను ఉపయోగించి తేనె పట్టును తయారు చేయండి.



తేనెపట్టు



తేనెటీగలు మూడు రకాలు

కూలి తేనెటీగలు తమ శరీరం నుండి వచ్చే మైనమును ఉపయోగించి తేనె పట్టును నిర్మిస్తాయి. పుష్పముల నుండి మకరందమును సేకరించి తేనె గూటికి తీసుకొస్తాయి. తేనెటీగలు మకరందమును తేనెగా మార్చుతాయి తేనె పట్టులోని గదులలో తేనె నిల్వ చేయబడుతుంది.





- రాణి తేనెటీగ తేనె పట్టులోని కొన్ని గదులలో గుడ్లను పెట్టి తేనెటీగలను ఉత్పత్తి చేస్తుంది.
- మగ తేనెటీగలు రాణి తేనెటీగకు సహాయం చేస్తాయి.

చేసి నేర్చుకొందాం

1. తేనె పట్టు చిత్రం గీయండి



2. పదాల నిధిని ఉపయోగించి క్రింది ఖాళీలను పూరించండి

అ) కూలీ తేనెటీగలు _____ ను నిర్మిస్తాయి.

ఆ) కూలి తేనెటీగ _____ ను తయారు చేస్తాయి.

ఇ) _____ తేనెటీగ గుడ్లను పెడుతుంది.



పరిశీలిద్దాం చర్చిద్దాం

కీటకాలు

కీటకాలు అనగానేమి?



- కీటకాలు చెట్లలో, నేల క్రింది భాగములో, నీటిలో మరియు మన ఇండ్లలో నివసిస్తాయి.
- చీమలు, సీతాకోకచిలుకలు మరియు తేనెటీగలు మనము సాధారణంగా చూడగలిగే కీటకాలు.
- కీటకాలు 6 కాళ్ళను, 4 రెక్కలను మరియు 2 స్పర్శాంగము (మీసము) లను కలిగి ఉంటాయి.
- ఇది 3 శరీర భాగాలను కలిగి ఉంటాయి. అవి తల, మధ్యభాగం (రొమ్ము) మరియు వెనుక భాగం (ఉదరం).
- కొన్ని కీటకాలకు రెక్కలు ఉండవు. ఉదాహరణ: తలలోని పేలు, నల్లులు.
- చిన్న జీవులన్నీ కీటకాలు కావు. ఉదాహరణ: సాలీడు, బండ పురుగు.



చిన్న జీవులన్నీ కీటకాలు కావు అని విద్యార్థులు అర్థం చేసుకొనుటకు సహాయం చేయండి.

కీటకం యొక్క శరీర భాగాలు



ప్రత్యేక లక్షణాలు

- చీమలు తమ స్పర్శాంగమును తాకుట ద్వారా సంభాషిస్తాయి.



- ఒక చీమ వదిలి వెళ్ళిన వాసన జాడను ఇతర చీమలు అనుసరిస్తాయి.
- సీతాకోకచిలుకకు పుష్పముల నుండి మకరందాన్ని పీల్చడానికి ఉపయోగపడే పొడవాటి గొట్టమును తొండం అంటారు.
- తేనెటీగకు తన కొండెము / ముల్లు తనను రక్షించుకోవడానికి తోడ్పడుతుంది. తేనెటీగలకు ఆటంకం కలిగించకండి. అవి మనల్ని కుడితే అది చాలా నొప్పిగా ఉంటుంది.



చేసి నేర్చుకొందాం

1. తేనెటీగ ల భాగాలను గుర్తించండి.



2. సీతాకోకచిలుక, చీమ మరియు తేనెటీగల శరీర భాగాలను పోల్చండి. ఈ శరీర భాగాలలోని సారూప్యతను మరియు తేడాలను పట్టిక పరచండి.

కీటకాలు	సీతాకోకచిలుక	చీమ	తేనెటీగ
సారూప్యతలు			
తేడాలు			

ఇటువంటి పట్టికను ఉపయోగించి మరిన్ని సారూప్యత మరియు తేడాలను వ్రాయుటకు విద్యార్థులకు సహాయం చేయండి.

3. రెక్కల అమరికను పరిశీలించి పటమును గీయండి.



తూనీగ



మిణుగురు పురుగు





పత్ర కీటకము



కర్ర కీటకము

4. క్రింద ఇవ్వబడిన వాటిని కీటకము లేదా కీటకము కాదు అని వ్రాయండి.



- 6 కాళ్ళు
- 4 రెక్కలు
- 3 శరీర భాగాలు
- 2 స్పర్శాంగాలు

తూనీగ ఒక _____ .



- 8 కాళ్ళు
- రెక్కలు లేవు
- 2 శరీర భాగాలు
- స్పర్శాంగాలు లేవు

సాలీడు ఒక _____ .

5. చిన్న జీవరాశుల పేర్లను వ్రాయండి. కీటకాలకు నేరుగా టిక్కు (✓) గుర్తును వేసి కారణాలను తెలపండి.

చీమ	తూనీగ	మిడుత
తేనెటీగ	రోకటి బండ పురుగు	వానపాము
తోమ	బొద్దింక	ఆరుద్ర పురుగు



☐

_____



☐

_____



☐

_____



☐

_____



☐

_____



☐

_____



☐

_____



☐

_____



☐

_____

వీటికి,

1. _____.

2. _____.

3. _____.



కీటకాలను ఇబ్బంది పెట్టవద్దు

6 పట్టిక పరచండి.



ఆరుద్ర పురుగు



జెర్రి



ఈగ



మిణుగురు పురుగు



రోకటి బండ పురుగు



దోమ

వ. సం.	కీటకాలు	రెక్కల సంఖ్య	కాళ్ళ సంఖ్య
1.	జెర్రి	లేదు	అనేకం
2.	ఆరుద్ర పురుగు		
3.	ఈగ		
4.	మిణుగురు పురుగు		
5.	రోకటి బండ పురుగు		
6.	దోమ		

పోలికలు ఒకటే అయినప్పటికీ – భిన్నముగా గల చిమట మరియు సీతాకోకచిలుక







చిమట	సీతాకోకచిలుక
చిమటలు లేత గోధుమ లేదా బూడిద రంగులో ఉంటాయి.	సీతాకోకచిలుకలు ప్రకాశంగా వర్ణమయంగా ఉంటాయి.
చాలావరకు రాత్రి సమయంలో చురుకుగా ఉంటాయి.	చాలావరకు పగటి సమయంలో చురుకుగా ఉంటాయి.
విశ్రాంతి తీసుకొనేటప్పుడు అవి తమ రెక్కలను చదునుగా చాచుతాయి.	విశ్రాంతి తీసుకొనేటపుడు రెక్కలను నిటారుగా పైకి ఎత్తి పట్టుకుంటాయి.

కీటకములో జీవిత చక్రము

పరిశీలిద్దాం చర్చిద్దాం

చీమ జీవిత చక్రం

1 గ్రుడ్లు

చీమలు తమ గూటిలో అసంఖ్యాక తెల్లటి గుడ్లను పెడతాయి.



2 లార్వా

ఇది మెత్తని వెచ్చటి స్థితి. ఈ స్థితిలో ఇవి బాగా తిని పెరుగుతాయి.

3 ప్యూపా

లార్వా ఒక రక్షక కవచం లోపలి వైపు ప్యూపాగా వృద్ధి చెందును.

4 యవ్వని దశలోని చీమ

చీమ పూర్తిగా అభివృద్ధి చెంది లార్వా నుండి వెలుపలకు వస్తుంది.

సీతాకోకచిలుక జీవిత చక్రం

1 గ్రుడ్డు దశ

సీతాకోకచిలుక పత్రముల క్రింది భాగములో చిన్న చిన్న గ్రుడ్లను పెడుతుంది.

2 గొంగళి పురుగు దశ

గ్రుడ్డు నుండి వెలుకలకు వచ్చిన గొంగళి పురుగు (లార్వా) పత్రములను ఆహారంగా తీసుకొని వేగంగా పెరుగుతుంది.



3 ప్యూపాదశ

రక్షక కవచము నుండి వెలుపలకు వచ్చిన గొంగళి పురుగు ప్యూపాగా మారుతుంది.

4 యవ్వన దశ

పూర్తిగా అభివృద్ధి చెందిన సీతాకోకచిలుక ప్యూపా నుండి వెలుపలికి వస్తుంది.

చేసి నేర్చుకొందాం

1. జీవిత చక్రములోని వివిధ దశలను సరైన క్రమములో సంధానించండి.





2 సీతాకోకచిలుక జీవిత చక్రంలోని దశల పటమును గీచి భాగాలను గుర్తించండి.



సీతాకోకచిలుకలు తమ పాదం ద్వారా రుచి చూడగలవు.

పరిశీలిద్దాం చర్చిద్దాం

తల్లిని పిల్ల జీవులతో పోల్చుము.


కుక్క


కుక్కపిల్ల


సీతాకోకచిలుక


గొంగళి పురుగు


కోడి


కోడి పిల్ల


చీమ


లార్వా

పిల్ల కీటకాలు, తల్లి కీటకాలు ఒకే రకంగా కనిపిస్తాయా?



కీటకాలలో పిల్ల కీటకం తన తల్లి కీటకాలను పోలి ఉండవు.

సహాయక మరియు హానికర కీటకాలు

ఇంటి వద్ద ప్రయత్నించండి



మీ ఇంటి బయట కొంత ఆహారాన్ని మూత పెట్టకుండా ఉంచండి. ఆహారం కొరకు అక్కడికి వచ్చే కీటకాలను గమనించి వాటిని జాబితా పరచండి.

1. _____
2. _____
3. _____

తేనెటీగలు, సీతాకోకచిలుకలు మరియు చీమలు వంటి కీటకాలు మనకు సహాయపడతాయి.

దోమలు, ఈగలు, మిడతలు, పేలు మరియు బొద్దింక వంటి కీటకాలు హాని కలిగిస్తాయి.



తూనీగ మరియు వానపామును వ్యవసాయదారుని స్నేహితులు అంటారు. ఎందుకు?





మిడత – పంటను తినే జీవి



- మిడతలు మొక్కలపై మరియు వాటి చుట్టూ నివసిస్తాయి.
- ఇవి పత్రములను తింటాయి మరియు తరచుగా పంటలను నాశనం చేస్తాయి.

దోమ – వ్యాధులను వ్యాప్తి చేసేది

1. దోమలు నిలకడగా ఉన్న నీటిలో గ్రుడ్లు పెడతాయి.
2. దోమ తన తొండం సహాయంతో మన చర్మాన్ని కుట్టి రక్తాన్ని పీలుస్తుంది.
3. మలేరియా డెంగ్యూ జ్వరం వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయి.



వ్యాధుల నివారణ



మీ చుట్టూ నీరు నిల్వ కాకుండా పరిసరాలను శుభ్రంగా మరియు పొడిగా ఉంచండి.



దోమ కాటును నివారించుటకు దోమ తెరలను వాడండి.



తలుపులు కిటికీలను ఎల్లప్పుడూ మూసి ఊహించండి. లేదా వాటికి వలను అమర్చండి.



పరిసరాలలో నీరు నిల్వ ఉండుటకు గల కారణాలను దాని నివారించే మార్గమును అర్థం చేసుకొనుటకు విద్యార్థులకు సహాయం చేయండి.

అభ్యసనా తనిఖీ

1. క్రింది వాటిని వర్గీకరించండి.

తేనెటీగ, సాలీడు, సీతాకోకచిలుక, వానపాము, చీమ, రోకటి బండ పురుగు, ఈగ , జెర్రి

కీటకము	కీటకము కాదు

2. ఇచ్చిన సూచనలు ఆధారంగా సరియైన రేఖీయ చిత్రమును ఎంపిక చేసి గీయండి.

అ) నాకు వర్ణమయమైన రెక్కలు కలవు.
నేను ఒక పుష్పము నుండి వేరొక పుష్పమునకు ఎగరగలను.
నేను పుష్పము నుండి మకరందమును పీల్చుకొంటాను.
నేను గ్రుడ్ల నుండి గొంగళి పురుగును పొదుగుతాను.
నేనెవరిని? _____



ఆ) నేను అతి చిన్న కీటకమును.
నేను కాలనీలో నివసిస్తాను మరియు పని చేస్తాను.
నేను నా కన్నా బరువైన ఆహార పదార్థాన్ని మోయగలను.
నేను తీయటి వస్తువులను ఇష్టపడతాను.
నేనెవరిని? _____



ఇ) నేను చాలా చిన్న ఎగరగలిగే కీటకమును.
నేను జంతువులను మరియు మనుషులను కుడుతాను.
నేను రక్తాన్ని పీలుస్తాను.
నేను వ్యాధులను వ్యాపింప చేస్తాను.
నేనెవరిని? _____



3. హానికర మరియు సహాయకర కీటకాలను గుర్తించి (✓) గుర్తువేయండి.

వ. సంఖ్య	కీటకము పేరు	హానికరమైనది	సహాయకరమైనది
1.	సీతాకోకచిలుక		
2.	దోమ		
3.	తేనెటీగ		
4.	మిడత		
5.	చీమ		

4. సీతాకోకచిలుక జీవిత చక్రము భాగాలు గుర్తించండి.





నేనేమి నేర్చుకొన్నాను

- నేను కీటకాలను గుర్తించగలను.
- చీమ, సీతాకోకచిలుక మరియు తేనెటీగల లక్షణాలను నేను వివరించగలను.
- నేను కొన్ని కీటకాల జీవిత చక్రమును గీసి భాగాలు గుర్తించగలను.
- నేను కీటకాలను హానికర మరియు సహాయకర కీటకాలుగా వర్గీకరించగలను.
- నేను సారూప్యత మరియు తేడాల ఆధారంగా కీటకాలను పోల్చగలను.

నేను చేయగలను

1. సరైన సమాధానమును వ్రాయుము.



నేను చీమను.

నాకు _____ కాళ్లు గలవు.

నేను ఇతర చీమలతో కలిసి _____ లో నివసిస్తాను.

నేను ఒక _____.

2. సరికాని దానికి వృత్తమును గీయుము.






_____

3. చీమ జీవిత చక్రంలోని దశల భాగాలను గుర్తించుము.



_____ _____

_____ _____

ప్యూపా, యవ్వన దశ, చీమ, గ్రుడ్లు, లార్వా

4. మౌఖిక ప్రశ్న

కీటకాలు ఏ విధంగా సహాయకరంగా లేదా హానికరంగా ఉన్నాయి? ఉదాహరణలతో వివరించండి.



5. ప్రాజెక్టు

మీ ఇంటి పరిసరాలు మరియు పాఠశాల ఉద్యాన వనంలోని కీటకాలను పరిశీలించండి.

అ) మీరు చూసిన కీటకము బొమ్మను గీసి క్రింది ఖాళీలను పూరించండి.

1. కీటకము పేరేమి? _____

2. దానిని ఎక్కడ చూశారు? _____

3. అది ఏమి చేస్తున్నది? _____

ఆ) దోమ లేదా ఈగ వంటి హానికర కీటకాల గురించి ఒక అవగాహన పత్రమును సృష్టించండి.

మీ అవగాహన పత్రము క్రింది అంశాలను కలిగి ఉండాలి.

1. కీటకము పేరు

2. దాని వలన కలిగే సమస్యలు

3. మనలను కాపాడుకొనే ఒక మార్గం

అభ్యసనా ప్రయాణం

- సాధారణంగా మనం చూడగలిగే కీటకాల జీవితచక్రమును అర్థం చేసుకొంటారు.
- కీటకాల లక్షణాలను మరియు పర్యావరణానికి వాటి ప్రాముఖ్యతను అభినందిస్తారు.
- భద్రత రాహిత్య పరిస్థితులలో భద్రతా నియమాలను పాటిస్తారు మరియు సత్ప్రవర్తనను కలిగి ఉంటారు.
- వేర్వేరు సందర్భాలలో భద్రత సహిత, భద్రత రహిత ప్రవర్తనాలను గుర్తిస్తారు.
- దైనందిన కార్యకలాపాలలో అనుచిత భంగిమలు పాటిస్తారు.
- వివిధ రకాల కదలికలను వివిధ కీళ్ళను మరియు వాటి ఉపయోగాలను గుర్తిస్తారు.



మూడవ తరగతి

ప్రధమాంతరము

సాంఘిక విజ్ఞానము



ముందుమాట

తమిళనాడు విద్యా ప్రణాళిక **2025** యొక్క ఉద్దేశాలను ఆధారంగా చేసుకొని మూడవ తరగతికైన పాఠ్య పుస్తకం రూపొందించబడినది.

ఈ పాఠ్య పుస్తకము ఆనంద భరిత అభ్యసనము, పరిశోధించి తెలుసుకోవడం, విద్యార్థుల రోజువారి జీవితంతో సంబంధం గల అనుభవాల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించడం వంటి వాటిని దృఢపరుచుచున్నది.

ఈ పాఠ్య పుస్తకం తమిళనాడు రాష్ట్ర విద్యా ప్రణాళిక ప్రతిపాదించినట్లు అందరినీ సమైక్యపరచి రాజ్యాంగ నియమాలను పాటించడం, వయసుకు తగినట్లు జాతి ,లింగ, వైవిద్యం గురించిన రాజ్యాంగ నైపుణ్యాలను పాటించడం, నిశిత ఆలోచనలతో కూడిన అవగాహన ఏర్పరచడం, స్థానిక ఆచారాలను సమగ్ర పరిచి అర్థం చేసుకొని పరిసర విద్యా అవగాహన, 21 వ శతాబ్దపు నైపుణ్యాలు, సాంఘిక అవగాహన మొదలగు వాటిని కలిగి ఉన్నది.

అభ్యసన అభివృది

సాంఘిక విజ్ఞాన పాఠ్య పుస్తకం అభ్యాసకుల జీవితంలో దగ్గరైన వారి స్వీయ గుర్తింపు , కుటుంబం , తరగతి గది పరిసరాలు మొదలగు ముఖ్యాంశాలతో ప్రారంభమగుచున్నది. తరువాత క్రమంగా సాంఘిక సంస్థలు, ఆచారములు, పరిసరాలు వంటి అంశములుగా శీర్షికలుగా విస్తరించుచున్నది.

అధ్యాయం 1 సుమతి మరియు స్నేహితులు

- తమ బలం, ఆసక్తి మరియు నైపుణ్యాలు వంటి వాటిని గుర్తించడం.
- కుటుంబస్తుల పనులను అర్థం చేసుకోవడం ఉపయోగకరమైన తరగతి గది ప్రవర్తనను గుర్తించడం.

అధ్యాయం 2 సుమతి ఊరు

- తమ చుట్టూ గల ప్రజలను ప్రదేశాలను గుర్తించడం.
- తమ చుట్టూ గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, గ్రంథాలయము మరియు రక్షకభట నిలయము.
- వంటి ప్రదేశాలలో జరుగు కార్యకలాపములను అర్థం చేసుకోవడం.

పాఠ్య పుస్తకం యొక్క ముఖ్య అంశాలు

- విద్యార్థుల భావాలకు విలువనివ్వడం.
- సాంఘిక నైపుణ్యాలను.
- పెంపొందించుటకైన అవకాశాన్ని ఇవ్వడం.

చర్చించి అభ్యసిద్దాం



- పరిశీలించి చర్చించడం.
- ప్రశ్నల ద్వారా చర్చించడం.
- సంబంధమేర్పరచి చర్చించడం.

మాట్లాడుదాం రండి



- బహుముఖ ప్రజ్ఞకు విలువనివ్వడం.
- ఇతరుల స్థానంలో ఉండి ఆలోచించడం.
- నమ్మకంతో తమ భావాలను వ్యక్తీకరించడం.

రండి గీద్దాం / పాడుదాం రండి / నటిద్దాం రండి

- కళల సమన్వయం
- సృజనాత్మకత
- కలిసి నేర్చుకోవడం



రాద్దాం రండి



- సమాచార మార్పిడి.
- సంఘటనలను వరుసక్రమ పరచడం.
- భావాలను వ్యక్తీకరించడం.

నైపుణ్య ఆధారిత సంపూర్ణ మూల్యాంకనం

మూల్యాంకనం అనునది కంఠస్థము చేయడం మాత్రమే కాక నిశితంగా పరిశీలించడం, పాలుపంచుకోవడం, సరళ పదాలలో వ్యక్తీకరించడం మొదలగు కృత్యాలను ఆధారంగా చేసుకుని నైపుణ్య ఆధారితమైన సంపూర్ణ మూల్యాంకనముగా ప్రణాళిక చేయబడినది.

అభ్యసన మూల్యాంకనం



ప్రతి ముఖ్య శీర్షిక తరువాత రాత పరీక్ష, మౌఖిక ప్రశ్న, కార్యచరణ మొదలగు పలు మూల్యాంకన పద్ధతులను ఉపయోగించి మూల్యాంకనం చేయడం.

ప్రత్యేక మూల్యాంకనం



ప్రతి అధ్యాయంలోనూ విద్యార్థులు తమ అభివృద్ధిని తమంతట తామే మూల్యాంకనం చేసుకొనుటకు అవకాశం ఇవ్వడం.

ఈ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు తమ పరిసరాలను గమనించుటకు ,ప్రశ్నించుటకు, అర్థం చేసుకుటకు ప్రారంభించుదురు. ఈ సాంఘిక విజ్ఞాన పాఠ్య పుస్తకం విద్యార్థుల సాంఘిక పరమైన ఆసక్తి, బహుముఖ ప్రజ్ఞ మరియు పరిసరాల మీద గల బాధ్యతను పెంపొందించుటకు సహాయపడును అని ఆశించడమైనది.

విషయసూచిక

భాగం–1

సుమతి మరియు స్నేహితులు

సుమతి కుటుంబం	139
రాము కుటుంబం	145
భాను కుటుంబం	147
నా తరగతి గది	150







భాగం–2

సుమతి ఊరు...	156
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో...	161
గ్రంథాలయంలో...	163
అత్యవసర పరిస్థితిలో సహాయానికి...	167
ప్రజలను రక్షించుటకు...	169

e-book

i-book

భాగం 1

సుమతి మరియు స్నేహితులు


సుమతి


రాము


భాను

సుమతి, రాము, భాను ముగ్గురు స్నేహితులు. వారు మూడవ తరగతి చదువుతున్నారు. వారు కడలూరులో నివసిస్తున్నారు.

సుమతి కుటుంబం



చర్చించి నేర్చుకుందాం





పిల్లల ప్రత్యేక ప్రతిభను గుర్తించి వాటిని పెంపొందించే మార్గాలను తరగతి గదిలో చర్చించుమమి.

మాట్లాడుదాం రండి

సాంస్కృతిక కార్యక్రమాలలో ఏ పోటీలలో కలుసుకుంటారు? ఎందుకు?

ఎంచుకుందాం

మీకు నచ్చిన వాటిని (✓) చేయండి.








వ్రాద్దాం రండి

మీకు నచ్చినవి	మీ ఇద్దరికీ నచ్చినవి	మీ స్నేహితులకు నచ్చినవి
ఆటలాడటం	కథలు వినడం	మాట్లాడటం

కనుగొందాం

సూచనలను బట్టి సామర్థ్యం కనుగొని వ్రాయుము.

(నాట్యమాడుట, చిత్రించుట, పొడుపు కథలు చెప్పుట, నటించుట, కాగిత ఆకారములు చేయుట, పాటలు పాడుట)



మధురమైన స్వరం!
వినుటకు ఇష్టపడెదరు!
విని ఆనందించెదరు!



కాళ్లు ఆడుతాయి!
చేతులు కదులుతాయి!
కళ్ళు మాట్లాడుతాయి!



రంగులు అద్దుతాను!
ఆకారాన్ని ఇస్తాను!
రూపాన్ని సృష్టిస్తాను!



ప్రశ్నలను అడుగుతాను!
సూచనలను ఇస్తాను!
ఆలోచింప చేస్తాను!



కాగితాలు తీసుకుంటాను!
మడత పెట్టి అతికిస్తాను!
అందమైన వస్తువులను!
రూపొందిస్తాను!



విద్యార్థులను పొడుపు కథలు రూపొందించడానికి ప్రోత్సహించి వాటిని తరగతి గది కళల ప్రదర్శన పలకంలో ప్రదర్శించండి.



చర్చించి నేర్చుకుందాం





అతిథులను ఆహ్వానించుటకు
సుమతి తన ఇంటిని శుభ్రం చేస్తుంది.
అన్నయ్య ఇంటిని అలంకరిస్తున్నాడు. బామ్మ
వంటగదిలో సహాయం చేస్తుంది. తాతయ్య
బజారుకు వెళ్లి
వస్తువులు కొని తెచ్చారు.
అందరూ కలిసి తమ పనులను
సంతోషంగా చేస్తున్నారు.







అతిథులను ఆహ్వానించడం, సత్కరించడం, పనులను పంచుకోవడం మొదలగు వాటిని గూర్చి విద్యార్థుల వద్ద చర్చించాలి. పనులను పంచుకుని చేయడం మంచిదని విద్యార్థులకు చెప్పుము.



పాత్రలు ఎవరు కడిగిననూ మెరియును.









ఎంచుకుందాం

అతిథులను ఆహ్వానించే కార్యక్రమాలను వరుస క్రమపరిచి వ్రాయుము.

(ధన్యవాదములు చెప్పడం, నీళ్ళు ఇవ్వడం, భోజనం వడ్డించడం, పలకరించి ఆహ్వానించడం)






1. _____ 2. _____

3. _____ 4. _____

వ్రాద్దాం రండి

ఎవరు చేశారని వ్రాయుము


కూరగాయలు కొన్నవారు _____


వంట చేసినవారు _____


తోరణాలు కట్టిన వారు _____

నటిద్దాం రండి

మీ ఇంటికి వచ్చినట్లుగాను, మీరు వాళ్లను ఆహ్వానించినట్లుగాను నటించి చూపండి.



సుమతి కుటుంబ చిత్రం





విద్యార్థులకు వారి కుటుంబ సభ్యుల చిత్ర పటమును గీయుటకు మార్గ నిర్దేశం చేసి దానిని తరగతి గది కళల ప్రదర్శన ఫలకంలో ప్రదర్శించండి.

మాట్లాడుదాం రండి

సుమతి కుటుంబ చిత్రమును చూసి చర్చించుము.

వ్రాద్దాం రండి

i) సుమతికి రఘు ఏమవుతారు? _____

ii) సుమతి తండ్రి మరియు సుధా అన్నయ్య ఇద్దరూ ఒకరే అయితే, రఘుకు ఏం బంధుత్వము?

_____

అ) చిన్నాన్న (ఆ) తాత (ఇ) నాన్న (ఈ) అన్న

iii) సుమతి యొక్క నాన్న రాజు, రాజు యొక్క అమ్మ శంకరి, శంకరి సుమతికి ఏమవుతుంది?

_____

సుమతి యొక్క కుటుంబ చిత్రాన్ని చూసి మరి కొన్ని ప్రశ్నలు మరియు సమాధానాలను తయారు చేయుటకు విద్యార్థులకు మార్గదర్శకం చేయుము.

రాము కుటుంబం

చర్చించి నేర్చుకుందాం

రాము సముద్రపు ఒడ్డున ఇసుక ఇల్లు కట్టుకొని ఆడుకుంటున్నాడు. తన నాన్న రావడం చూసి పరుగెత్తి వెళ్లి ఆనందంతో గంతులు వేశాడు.

అతను "అమ్మ, తాత, అమ్మమ్మ, చిన్నాన్న, పిన్నమ్మ, పాప త్వరగా రండి! నాన్న వచ్చేసారు" అని అందరిని పిలిచాడు. నాన్న, చేపలు అమ్మగా వచ్చిన డబ్బుతో ఎన్నో వస్తువులు కొని తెచ్చాడు.

మిగిలిన డబ్బును అమ్మకు ఇచ్చాడు, దీనిని అమ్మ "ఈ నెల పొదుపుగా ఉంచుదాం" అని చెప్పారు. ఆరోజు సాయంత్రం అందరూ నాన్నతో కలిసి పాటలు పాడుతూ ఆనందంగా ఆడుకున్నారు.

వివిధ ప్రాంతాలలో నివసించే ప్రజల జీవన విధానాన్ని గురించి మరియు వారు ఒక కుటుంబంగా కలిసి ఎలా సంతోషంగా ఉండగలరో చర్చించుము.

కనుగొందాం

ధీరా తన ఇంట్లో ఆడిన ఆటను మీరు కూడా ఆడండి.

గెంతుతూ గెంతుతూ పరిగెత్తుకు రండి!
సూచనలు తీసుకుని చుట్టూ తిరగండి!
ఆ సూచనలకి సంబంధించిన
బంధుత్వాన్ని కనుగొనండి!



ఇక్కడ మీకోసం కొన్ని సూచనలు:

1. మీ తల్లిదండ్రుల పెద్ద కుమారుడు మీకు ఏమవుతారు? _____

2. నాన్నగారి సోదరి మీకు ఏమవుతారు? _____

3. నాన్నగారి అమ్మ మీకు ఏమవుతారు? _____

4. _____

5. _____

పై సూచనలు లాగే మరికొన్ని సూచనలు రూపొందించి విద్యార్థులకు ఆటలలో పాల్గొనేలా ప్రోత్సహించండి.

మాట్లాడుదాం రండి

మీ బంధువులతో కలిసి ఆడుకున్న అనుభవాలను చెప్పుము.

వ్రాద్దాం రండి

మీ బంధువులను మీరు ఏమని పిలుస్తారో వ్రాయుము.

అవ్వ – అమ్మమ్మ, నానమ్మ _____

తాతయ్య – _____

చిన్నాన్న – _____

మామ – _____

అత్తయ్య – _____

పిన్నమ్మ – _____

భాను కుటుంబం

చర్చించి నేర్చుకుందాం



మా ఇంట్లో నేను, అమ్మ, చిట్టు, కిట్టు, మిట్టు ఉన్నాము.

చిట్టు మా పెంపుడు కుక్క. కిట్టు మరియు మిట్టు మా పిల్లి పిల్లలు.



మా అమ్మ బ్యాంక్ మేనేజర్.



అమ్మతో కలిసి నేను పాఠశాలకు వెళ్తాను.



అమ్మ ఇంటికి వచ్చేవరకు, నేను నా పెంపుడు జంతువులతో ఆడుకుంటాను.



నేను మరియు అమ్మ సెలవు రోజుల్లో గ్రంథాలయానికి వెళ్తాము.



మా ఇష్టాయిష్టాలు అమ్మ అర్థం చేసుకుంటుంది. సెలవుల్లో మేమంతా కలిసి ఉద్యానవనంకు వెళ్తాము. మాకు అంతా మా అమ్మే!



విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో గడిపిన సంతోషకరమైన క్షణాలను గురించి చర్చించుము.

మాట్లాడుదాం రండి

మీ ఇంట్లో పెంచుకుంటున్న / మీరు పెంచుకోవాలనుకుంటున్న పెంపుడు జంతువులు ఏవి?

మీ బంధువులతో కలిసి మీరు వెళ్లడానికి ఇష్టపడే ప్రదేశాలు ఏవి?

వ్రాద్దాం రండి



మా అమ్మ మంచివారు!
నాకు ఇష్టమైనవారు!
పెంపుడు జంతువులు పెంచేవారు!
మా ఇష్టాయిష్టాలు తెలిసినవారు!
ప్రేమగా చూసుకునేవారు.

మా _____

_____

_____

_____

విద్యార్థులకు ఇష్టమైన కుటుంబ సభ్యుల గురించి వ్రాయడానికి ప్రోత్సహించుము.

బొమ్మలు గీద్దాం రండి

మీకు ఇష్టమైన పెంపుడు జంతువు బొమ్మను గీసి, దానికి రంగు వేసి, పేరు పెట్టండి.



అభ్యాసనా ప్రయాణం

1. రాము కుటుంబ చిత్రాన్ని పరిశీలించి జవాబులివ్వు.



(పిన్నమ్మ, కుమార్తె, పెద్దమ్మ, చిన్నాన్న, తాతయ్య)

1. నరేష్‌కు మీనా, ఏం బంధుత్వం అవుతుంది? _____.

2. జయ నానమ్మ భర్త రాముకు ఏం బంధుత్వం? _____.

3. మీనా, కవితను ఏమని పిలుస్తుంది? _____.

4. రాముకు మాల ఏం బంధుత్వం అవుతుంది? _____.

5. రాము, నరేష్‌ను ఏమని పిలుస్తాడు? _____.

2. మౌఖిక ప్రశ్న

కుటుంబ వేడుకల్లో మీరు కలిసిన బంధువుల గురించి తరగతి గదిలో చర్చించుము.

3. కార్యచరణ ప్రణాళిక

వార్తాపత్రికలలో ఛాయాచిత్ర చట్రమును తయారు చేయండి. దానిలో మీ కుటుంబ ఛాయాచిత్రమును అతికించి తరగతి గదిలో ప్రదర్శించుము.



నేను నేర్చుకున్నవి

నేను నేర్చుకున్న అంశానికి ☆ గుర్తుకు రంగు వేస్తాను.

1. కుటుంబ బంధుత్వాలను అర్థం చేసుకొని, ఆ బంధుత్వాల పేర్లను తెలుపుదును.

2. నా ప్రతిభను గుర్తించి, దానిని ప్రదర్శిస్తాను.

నా తరగతి గది

చర్చించి నేర్చుకుందాం

ఉపాధ్యాయులు తరగతి గదిలోకి వచ్చారు. విద్యార్థులు నమస్కారం చెప్పారు. ప్రార్థన సమావేశంలో ఉత్తమ తరగతికి బహుమతి ఇస్తామని, ఉదయం ప్రధానోపాధ్యాయులు ప్రకటించారు.





బహుమతి పొందడానికి మనం ఏం చేద్దాం?

ప్రతి ఒక్కరూ ఒక్కో సలహా ఇచ్చారు .ఆ జాబితా చాలా పెద్దదయ్యింది. ఉపాధ్యాయులు వాటిని తరగతి గదిలో చేయవలసినవి – చేయకూడనివి అని రెండుగా విభజించి వ్రాశారు.



తరగతి గదిలో

చేయవలసినవి	చేయకూడనివి
తరగతి గదికి సరియైన సమయానికి రావడం.	చెత్తను కింద పడేయకూడదు.
ఇతరులు మాట్లాడేటప్పుడు వినడం.	బల్లలపై పిచ్చి గీతలు గీయకూడదు.
తరగతిగదిని శుభ్రంగా ఉంచడం.	స్నేహితులను నెట్టకూడదు.
అందరూ ఐక్యమత్యంగా ఉండటం.	గొడవ పడకూడదు.

"తరగతి గది నిబంధనలను పాటిస్తూ, ఖాళీ సమయంలో మీ ప్రతిభను కూడా ప్రదర్శిస్తే ఖచ్చితంగా బహుమతి గెల్చుకోవచ్చు" అని ఉపాధ్యాయులు చెప్పారు.విద్యార్థులు తమకు నచ్చిన పనులను గురించి ఒక్కొక్కటిగా చెప్పడం ప్రారంభించారు.



విద్యార్థులను తమ తరగతి గదికి తగిన నియమాలను రూపొందించుకునేలా ప్రోత్సహించండి.

నచ్చిన సమయం



కథలు చదివేవారు – పుస్తకాలను మార్చుకున్నారు.



చిత్రకారులు – రంగులు మార్చుకున్నారు.



పిల్లలు – అటు ఇటు నడిచారు.
అయినను తరగతి గది – నిశ్శబ్దంగా ఉన్నది.



ఉపాధ్యాయులు సంతోషించారు,
కొత్త ప్రయత్నం విజయవంతమైంది.

ఇకపై వారానికి ఒక గంట పిల్లలకు నచ్చిన సమయం.



మీకు తెలుసా?

రాష్ట్రస్థాయి కలైతిరువిలా పోటీ విజేతలు కళైయరసన్, కలైయరసి బిరుదు పొందవచ్చును.

మాట్లాడదాం రండి

నచ్చిన సమయంలో మీరు ఏమి చేయదురు?









వ్రాద్దాం రండి



పవన్ పాట పాడాడు.

వాణి వామన గుంతలు ఆడింది.

పల్లవి పూలదండ కట్టింది.

చిత్ర చిత్రం గీసింది.

నేను, _____

_____

_____

_____

_____

విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి నచ్చిన సమయంలో చేయు పనులను వ్రాయుటకు ప్రోత్సహించుము.

ఎంచుకుందాం

తరగతి గది సంఘటనలను గమనించి. సరియైన చర్యకు (✓) గుర్తించుము.









ఆలోచించి వ్రాద్దాం

వాక్యాలను చదివి, సరియైన సమాధానాన్ని ఎంచుకోండి.

- డేవిడ్ ప్రతిరోజు చిత్రాలు గీయుటకు ఇష్టపడుతాడు.
- సుమ ప్రతిరోజు పరుగు పందెం కోసం శిక్షణ పొందుతుంది.

1. డేవిడ్ ఏ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకున్నాడు?

అ) క్రీడ
ఆ) చిత్రలేఖనం
ఇ) చదవడం
ఈ) హస్త కళాకృతులు చేయడం

2. సుమ ఏ పోటీలో పాల్గొనడానికి శిక్షణ పొందుతోంది?

అ) పరుగు పందెం
ఆ) పాటల పోటీ
ఇ) వ్యాసరచన
ఈ) చిత్రలేఖన



అభ్యాసనా ప్రయాణం

1. చిక్కు ప్రశ్నలకు సమాధానాలను కనుగొని సరియైన పదాలను గడులలో నింపుము.

(నటన, గానం, చిత్రలేఖనం, సృజన, నాట్యం)

పై నుండి క్రిందికి

1. కథాపాత్రగా నటించడం.
2. తీయనైన స్వరంతో పాడడం.

ఎడమ నుండి కుడికి

3. బొమ్మలు గీయడం.
4. సంగీతానికి తగినట్లు శరీరాన్ని కదిలించి ఆడడం.
5. క్రొత్తగా రూపొందించడం.



2, మౌఖిక ప్రశ్న

మీరు మీ ఇంట్లో ఇష్టపడి చేసే చర్యలను పంచుకోండి.

3, కార్యచరణ ప్రణాళిక

మీ స్నేహితులతో కలిసి తరగతిగది నియమాలను ఫ్లాష్ కార్డులో వ్రాసి, తరగతి గదిలో ప్రదర్శించండి.



విద్యార్థులను, ఫ్లాష్ కార్డులలో తమ తరగతి గది నియమాలను వ్రాసి చర్చింప జేయము.



నేను నేర్చినవి

నేను తెలుసుకున్న వాటికి ☆ రంగు వేస్తాను .

1. ఇతరులతో పంచుకొని చేసే పనులలో సంతోషంగా పాలుపంచుకొనగలను. ☆
2. తరగతిగది నియమాలను తెలుసుకొని వాటిని పాటించగలను. ☆



నేనే చేస్తాను

1. నీలిమ కుటుంబ చిత్రాన్ని పరిశీలించి జవాబులిమ్ము.



1. నీలిమ కుటుంబ సభ్యుల సంఖ్య _____.
2. 2, ఇంద్రజ యొక్క మామ కుమార్తె _____.
3. అరవింద్, కుమార్ అనునతని యొక్క _____.
4. రాధా విక్రం అనునతని _____.
5. నీలిమ యొక్క సహోదరుడు ఇంద్రజకు _____.

2. మౌఖిక ప్రశ్న

మీ ఇంటిలో అందరూ పంచుకొని చేసే పనులు ఏవి? మీరు వారికి ఏ విధంగా సహాయపడతారని చెప్పుము.

3. కార్యచరణ ప్రణాళిక



1. మీ కుటుంబ సభ్యుల ఆకారాలను చేతి వేళ్ళ బొమ్మలను చేసి అందులో వారి పేర్లను వ్రాసి తరగతి గది కళల ప్రదర్శన పలకంలో ప్రదర్శించండి.
2. మీ తరగతి గదిని అలంకరించుటకు అవసరమైన వస్తువులను చిత్రపటములు/ హస్తకళాకృతులు) చేసి తీసుకొని రండి.

భాగం 2

సుమతి ఊరు

చర్చించి అభ్యసిద్దాం



శిబిరానికి రేపు వెళ్దాం అత్తమ్మ.

అమ్మ, నేను కూడా వస్తాను.





సరే సుమతి. నువ్వుంటే శిబిరాన్ని గురించి ఇంకొంచెం తెలుసుకోవచ్చు.

అమ్మకు దారి తెలుసుగా సుమతి!

మేము అక్కడికి ఎలా వెళ్లాలి నాన్న?





తెలుసు, కానీ నేనే దారిని కనుగొందామని అనుకుంటున్నాను నాన్న.



అయితే సరే, మార్గచిత్రాన్ని గీసిస్తాను. దానిని అనుసరించి వెళ్ళు సుమతి.

మీ ఊరు మరియు పాఠశాలలో జరుగు వైద్య శిబిరంలో పిల్లలకు టీకాలు వేయడం, శక్తి మాత్రలు ఇవ్వడం, కంటి పరిశోధనలు చేయడం గురించి చర్చించుము.

కనుగొందాం

సుమతి ఇంటి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిని పరిశీలించి, ప్రశ్నలకు జవాబులిమ్ము.



1. సుమతి ఇంటి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిని చిత్రపటంలో గీసి చూపించుము.
2. భాను ఇంటి నుండి చౌక దుకాణానికి ఏ గడి ద్వారా వెళ్తే త్వరగా చేరుకోవచ్చు?

_____

3. పాఠశాలకు కుడి పక్కన గల గడి ఏది? _____
4. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎడమ పక్క గల ప్రదేశం ఏది? _____
5. భాను ఇంటికి దగ్గరగా గల గడి ఏది? _____
6. సుమతి ఇంటికి దూరంగా గల గడి ఏది? _____
7. సుమతి ఇంటి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో గల ప్రదేశాలను టిక్ చేయుము.



మార్గచిత్రాన్ని అర్థం చేసుకొనుటకు విద్యార్థులకు సహాయపడుము.

వ్రాద్దాం రండి

1. కరపత్రికను చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.



1. ప్రత్యేక వైద్య శిబిరం జరుగు రోజు _____
2. ప్రత్యేక వైద్య శిబిరం జరుగు సమయం _____
3. ప్రత్యేక వైద్య శిబిరం జరిగే చోటు ఏది? _____
4. ప్రత్యేక వైద్య శిబిరాన్ని జరిపించు శాఖ పేరును వ్రాయుము.

   _____

5. వైద్య శిబిరంలో చేసే పరిశోధనలను వ్రాయుము.

   _____

   _____

   _____

2. కరపత్రికను పూరించుము.

తమిళనాడు పర్యావరణ శాఖ మరియు శీతోష్ణస్థితి మార్పుల శాఖ జరిపించు

పర్యావరణ అవగాహన శిబిరం



రోజు: .....

సమయం: .....

వేదిక: .....

ప్రత్యేక అంశాలు:

....

....

నేటి విత్తనం...
రేపటి వనం!





కరపత్రికను తయారు చేయుటకు విద్యార్థులకు సహాయపడుము.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో...

చర్చించి అభ్యసిద్దాం





అమ్మ, బామ్మ, సుమతి మొదలగు ముగ్గురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క ప్రత్యేక వైద్య శిబిరంలో ఉన్నారు.



శిబిరంలో పేరును నమోదు చేసుకుంటున్నారు . వరుస చీటీని పొందుచున్నారు. కంటి పరిశోధన విభాగానికి వెళ్తున్నారు.



బామ్మ గారి వరుస వచ్చింది. కంటి వైద్య నిపుణులు బామ్మ గారిని పరిశోధించుచున్నారు. కంటి అద్దాలను ధరించమని చెప్పారు.



కంటి చుక్కల మందును తీసుకొని ఇంటికి చేరారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క విధులను చర్చించుము.

ఎంచుకుందాం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, ఆసుపత్రి మొదలగువాటితో సంబంధం గల చర్యలను (✓) చేయుము.









వ్రాద్దాం రండి

ఉద్యోగాలకు తగిన ఉద్యోగుల పేర్లను ఎంచుకొని వ్రాయుము

(అంబులెన్స్ డ్రైవర్, ఫార్మసిస్ట్, నర్సు, వైద్యుడు)

1. వైద్య పరిశోధన చేసేవారు – _____

2. రోగులకు సహాయపడేవారు – _____

3. మందులను ఇచ్చేవారు – _____

4. అంబులెన్స్‌ను నడిపేవారు – _____

గ్రంథాలయంలో...

చర్చించి అభ్యసిద్దాం

బామ్మగారు క్రొత్త కంటి అద్దాలను ధరించి సుమతీతో కలిసి గ్రంథాలయానికి వెళ్తున్నారు.





బామ్మ, గ్రంథాలయ ఉద్యోగి వద్ద సభ్యులకైన పత్రాన్ని అడుగుతున్నారు.

సుమతి ఆ పత్రాన్ని నింపేందుకు బామ్మ సహాయపడుతున్నారు.



బామ్మ మరియు సుమతి కలసి చిత్ర కథను చదువుచున్నారు .



గ్రంథాలయానికి వెళ్లడం ఒక మంచి అలవాటని, గ్రంథాలయంలో పాటించవలసిన నియమాలను గురించి విద్యార్థులతో చర్చించుము.



మీకు తెలుసా

చెన్నైలో గల అన్నా శతాబ్ది గ్రంథాలయం ఆసియాలోనే రెండవ అతిపెద్ద గ్రంథాలయముగా పేరుగాంచినది.

చదువుకుందాం! పంచుకుందాం!

సుమతి గ్రంథాలయం చదివిన కథ పుస్తకము యొక్క పేరు, రచయిత పేరు, నచ్చిన రచయితలను గురించి తన అమ్మతో పంచుకున్నది.

మీరు చదివిన పుస్తకాన్ని గురించి, మీరు కూడా పంచుకుంటారా?

పుస్తకం పేరు _____

రచయిత పేరు _____

కథలో నాకు నచ్చినవారు _____

పాడుదాం! వ్రాద్దాం!



గ్రంథాలయం వెళ్దాం
కథలెన్నో చదువుదాం
గ్రంథాలయం వెళ్దాం
చిత్రాలేన్నో_____
గ్రంథాలయం వెళ్దాం
నిశ్శబ్దంగా_____
గ్రంథాలయం వెళ్దాం
_____పెంచుకుందాం!

వ్రాద్దాం రండి

గ్రంథాలయంలో కనిపించు ప్రకటనలను వ్రాయండి.

పుస్తకాన్ని తీసినచోటే తిరిగి పెట్టండి.

అభ్యసనా ప్రయాణం

1. చిత్రపటాన్ని పరిశీలించి జవాబులివ్వు.

వారము	గ్రంథాలయానికి వచ్చినవారు
ఆదివారం	
సోమవారం	
మంగళవారం	
బుధవారం	
గురువారం	

i) ఏ రోజున గ్రంథాలయానికి ఎక్కువ మంది సందర్శకులు వచ్చారు ? _____

ii) బుధవారం ఎంతమంది సందర్శకులు వచ్చారు? _____

iii) ఏ రోజులలో గ్రంథాలయానికి ఒకే సంఖ్యలో సందర్శకులు వచ్చారు?

_____

2. మౌఖిక ప్రశ్న

ఆరోగ్యం సరిగా లేకపోతే మనం ఏం చేయాలి?

3. కార్యచరణ ప్రణాళిక

చిత్రంలో చూసిన వాటిని రేఖాచిత్రాలుగా గీసి దానిని తరగతి గది కళల ప్రదర్శన పలకంలో ప్రదర్శించండి.



కనుగొందాం

చిత్రపటాన్ని చూసి ప్రశ్నలకు జవాబులిమ్ము.



1. భాను పాఠశాలకు వెళ్లే దారిని చిత్రపటంలో గీసి చూపించుము.

2. తపాలా నిలయాన్ని వృత్తం గీసి గుర్తించుము.

3. వర్తక భవనం కుడి పక్క గల కట్టడం ఏది?

---

4. క్రీడా మైదానమునకు సమీపాన గల ఎరుపు రంగు కట్టడం ఏది?

---

5. ఉద్యానవనానికి సమీపాన గల ప్రదేశాల పేర్లను వ్రాయుము.

అత్యవసర పరిస్థితిలో సహాయానికి...

చర్చించి అభ్యసిద్దాం



నాన్న, నేను పాఠశాల నుండి ఇంటికి వచ్చే దారిలో ఉయంగ్... అని శబ్దం చేసుకుంటూ ఒక వాహనం వేగంగా వెళ్ళింది. దానిపై 108 అని వ్రాసి ఉంది. అది ఏం వాహనం నాన్నా?

అది అంబులెన్స్ సుమతి. ఆ వాహనం వెళ్లే సమయంలో అన్ని వాహనాలు దానికి తప్పకుండా దారి వదలాలి. అత్యవసర వైద్య సేవకైన సహాయక సంఖ్య 108. ఇలాగే పలు అత్యవసర సేవలకు కూడా సహాయక సంఖ్యలు ఉన్నవి.

అలాగా ...అవి ఏంటివి నాన్న?



రక్షకభట సహాయానికి **100**.

అగ్నిమాపక సేవలకు **101**.

ఓ... సంఖ్యలు చాలా సులువుగా ఉన్నాయే!

అవునమ్మా! నీలాంటి పిల్లల రక్షణకు, విద్యా ఆలోచనలకు కూడా సహాయక సంఖ్యలు ఉన్నవి..

అవి నాకు తెలుసు నాన్న. మా అచ్చు పుస్తకాలలో ఆ సంఖ్యలు ఉన్నవి..

CHILD LINE 1098 NIGHT & DAY TOLL FREE

14417 విద్యా సమాచార కేంద్రం

చాలా సంతోషం సుమతి! ఈ అత్యవసర సహాయక సంఖ్యలను సంప్రదించటానికి ఏ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదమ్మా!

వ్రాద్దాం రండి

1. వాహనములకు తగిన అత్యవసర సహాయక సంఖ్యలను వ్రాయుము.







2. సంఘటనలు చదివి జవాబులను వ్రాయుము.

కెవిన్ కుటుంబీకులు తమ ఇంటికి తాళం వేసి, మూడు రోజులు విహారయాత్రకు వెళ్లారు. ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తమ ఇంటిలో గల వస్తువులు దొంగిలించబడినవని తెలుసుకున్నారు. ఈ పరిస్థితిలో కెవిన్ కుటుంబీకులు సంప్రదించవలసిన సహాయక సంఖ్య ఏది? _____

3. సుమతి తెలుసుకున్న అత్యవసర మరియు ఉచిత సహాయక సంఖ్యలను వృత్తం గీసి వ్రాయుము.



_____ వైద్య సేవలు

_____ రక్షకభట సేవలు

_____ అగ్నిమాపక సేవలు

_____ పిల్లల భద్రత

_____ విద్యా సంబంధిత సలహాలు

చర్చించి అభ్యసిద్దాం

సుమతి వాళ్ళ నాన్న కార్యాలయానికి వెళ్ళుటకు తయారవుతున్నారు. అప్పుడు...



నాన్న నాన్న! కాస్త ఇక్కడ చూస్తారా

ఏంటి సుమతి?





పద్మ అనే పారిశుద్ధ్య సిబ్బంది తనకు దొరికిన బంగారు నగలను రక్షకభట నిలయంలో అప్పగించారు దొరికిన వస్తువులను మీ దగ్గర ఎందుకు ఇస్తున్నారు నాన్న?

తప్పిపోయిన వస్తువులను కనుగొనడం మా పని. పారిశుద్ధ సిబ్బంది అయిన పద్మా వలే అందరూ నిజాయితీగా ఉంటే మా పని చాలా సులువు అవుతుంది సుమతి.



మీరు ఇంకేమీ పనులు చేస్తారు నాన్న?

ప్రజలను రక్షించడమే మా ప్రధాన కర్తవ్యం అంతేగాక అత్యవసరకాల సహాయం, ఫిర్యాదులకు పరిష్కారం కనుగొనడం వంటి పనులు కూడా ఉన్నాయి. సరే సుమతి ఆలస్యం అవుతుంది వెళ్ళొస్తాను.



ఎవరూ చూడనప్పటికీ సరి అయిన పనిని చేయడమే అస్సలైన నిజాయితీ.



టాటా నాన్న.

ఎంచుకుందాం

1. రక్షకభటుల సహాయం అవసరమగు ప్రదేశాలను (✓) చేయుము.



2. క్రింది పనులలో రక్షకభటులకు సంబంధించిన పనిని ఎంచుకొని వ్రాయుము.

అ) ప్రజలను రక్షించడం. ◯

ఆ) ప్రజలు గుమిగూడే ప్రదేశాలలో వారిని నియంత్రించడం. ◯

ఇ) రాత్రి కాపలా. ◯

ఈ) వ్యాధిగ్రస్తులను పరిశోధన చేయడం. ◯

_____.

వ్రాద్దాం రండి

చిక్కు ప్రశ్నను రూపొందించుము.

1. నన్ను 101 అనే సంఖ్య ద్వారా సంప్రదించవచ్చు.
   నేను ఎరుపు రంగులో ఉంటాను.
   అగ్నిని ఆర్పుతాను.

2. నన్ను 108 అనే సంఖ్య ద్వారా సంప్రదించవచ్చు.



అభ్యసనా ప్రయాణం

1. సూచనలను చదివి గడులను నింపుము.

(గ్రంథాలయం, ఉద్యానవనం, అగ్నిమాపక నిలయం, రక్షక బటనిలయం, ఆసుపత్రి)



ఎడమ నుండి కుడికి

1. వైద్య పరిశోధన జరుగు చోటు
2. 101 తో సంబంధం గల నిలయం
3. నిశ్శబ్దంగా చదివే స్థలము
5. కాలక్షేపం

పైనుంచి కిందకి

4. ప్రజల రక్షణ

2. మౌఖిక ప్రశ్న



అత్యవసర సహాయ సంఖ్యలను ఏ పరిస్థితుల్లో ఉపయోగించవచ్చు?

3. కార్యచరణ ప్రణాళిక

'రక్షకభటుడు మీ స్నేహితుడు' అనే శీర్షికపై చిన్న గేయాన్ని వ్రాసి, తరగతి గదిలో ప్రదర్శించుము.






నేనే చేస్తాను

1. మార్గచిత్రాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబులిమ్ము.



1. మార్గచిత్రంలో సలీం ఇంటిని కనుగొని వృత్తం గీయుము.
2. మేరీ వాళ్ళ అమ్మ బ్యాంకుకు వెళ్ళదలచినచో, ఏ గడులను దాటి వెళ్ళవలెను?

_____

_____

3. రంజిత , సలీం, మేరీ మొదలగు ముగ్గురు సాయంత్రం సమయంలో వారి వారి ఇంటి నుండి ఒకే సమయంలో క్రీడా మైదానమునకు బయలుదేరారు . వారిలో ఎవరు మొదటిగా క్రీడా మైదానం చేరెదరు?

_____

4. సలీం ఇల్లు పాఠశాలకు దూరంగా ఉన్నది. తప్పా ఒప్పా?

_____

5, రైలు నిలయానికి దగ్గరగా ఉన్న ఇల్లు ఎవరిది?

6, సలీం మామగారు బస్సు నిలయం చేరుకున్నారు .అతను బయటికి రాగానే చూసే మొదటి గడి ఏది?



2. మౌఖిక ప్రశ్న

గ్రంథాలయము మనకు ఏ విధంగా ఉపయోగపడుచున్నది?

3. కార్యచరణ

1. మీ ఇంటి చుట్టూ గల ముఖ్యమైన ప్రదేశాలను మార్గచిత్రంగా గీసి తరగతి గదిలో ప్రదర్శించండి.
2. వైద్యుడు, రక్షకభటుడు, అగ్నిమాపక సిబ్బంది, సాంఘిక వేత్త వీరిలో ఎవరైనా ఒకరికి ధన్యవాదాలు తెలిపే అట్టను తయారు చేసి, తరగతి గదిలో ప్రదర్శించండి.



నేను నేర్చుకున్నవి

నేను తెలుసుకున్న దానిని ☆ రంగు వేస్తాను.

1. ఇంటికి , పాఠశాలకి దగ్గర గల ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించగలను. ☆
2. మార్గచిత్రాలను చూసి దారిని కనుగొనగలను. ☆
3. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, గ్రంథాలయము మరియు రక్షకభట నిలయం యొక్క విధులను సరళ పదాలలో వివరించగలను. ☆
4. అత్యవసర సహాయక సంఖ్యలను అవసరమైన పరిస్థితుల్లో ఉపయోగించగలను. ☆





అభ్యసనా ప్రయాణం





ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, గ్రంథాలయము మరియు రక్షకభట నిలయం యొక్క విధులను సరళ పదాలలో వివరించడం.

అత్యవసర సహాయ సంఖ్యలను, అవసరమైన పరిస్థితులలో ఉపయోగించడం.

మార్గచిత్రాలను ఉపయోగించి తమ చుట్టూ గల ప్రదేశాలను కనుగొనడం.

తరగతిగది నియమాలను తెలుసుకొని వాటిని పాటించడం.

కుటుంబ బంధుత్వాలను అర్థం చేసుకొని, బంధుత్వాల పేర్లను చెప్పడం.

తమ బలం, ఆసక్తి, నైపుణ్యం మొదలగువాటిని కనుగొని వివరించడం.



Standard 3 - Mathematics - Term - I
Telugu Medium

Textbook Development Team

Coordinator

Dr. T. Jayagandhi
Senior Lecturer,
SCERT, Chennai-6.

Reviewer

P. Radhakrishnan, B.T. Asst., (Maths)
GHSS Arungulam, Tiruvalangadu Block,
Tiruvallur District.

List of Translators

R. Jayasankar, SGT,
PUPS, Kodivalasa, Pallipat Block,
Tiruvallur District.

M.V. Revathi, SGT
PUPS, V.G.R. Kandigai, Pallipat block,
Tiruvallur District.

M. Sukanya, B.T. Asst.,
GHS KOTTAMEDU, poonamallee block,
Tiruvallur District

Digital Content Team

B. Magdalene Premalatha,
Digital Content Co-ordinator,
B.T. Asst., SCERT, Chennai.

T. Sivamalar Mannan, SGT,
PUPS, Kokkarakalvalasu,
Thoppampatti Block, Dindigul.

S. Gopalakrishnan,
B.T. Asst., GBHSS, Kunnam,
Perambalur.

Art and Design Team

M. Amalraj,
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

S. Ashok kumar, Designer

Illustration

R. Rajesh

Wrapper Design

Kathir Arumugam

Standard 3 - Science - Term - I
Telugu Medium
Textbook Development Team

Coordinator
Dr. T. Jayagandhi
Senior Lecturer,
SCERT, Chennai-6.

Reviewer
K. Dora Babu, B.T. Asst., (Science)
SKPD BHSS Sowcarpet,
chennai.

List of Translators
T. Hemavathi, Head Mistress
PUPS, Edigapettai, Pallipat Block,
Tiruvallur District

M. Sukanya, B.T. Asst.,
GHS KOTTAMEDU, poonamallee block,
Tiruvallur District

A. Yuvaraj, SGT
PUPS, Sanakuppam, Pallipat Block
Tiruvallur District.

Y. Jyothi, SGT
PUPS, C.N. Kandigai, Pallipat Block
Tiruvallur District.

Digital Content Team
B. Magdalene Premalatha,
Digital Content Co-ordinator,
B.T. Asst., SCERT, Chennai.

T. Sivamalar Mannan, SGT,
PUPS, Kokkarakalvalasu,
Thoppampatti Block, Dindigul.

S. Gopalakrishnan,
B.T. Asst., GBHSS, Kunnam,
Perambalur.

Art and Design Team
M. Amalraj,
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

S. Praveen, Designer

Illustration
B. Pramoth

Wrapper Design
Kathir Arumugam

Standard 3 - Social Science - Term - I
Telugu Medium

Textbook Development Team

Coordinator

Dr. T. Jayagandhi
Senior Lecturer,
SCERT, Chennai-6.

Reviewer

M. Sukanya, B.T. Asst.,
GHS KOTTAMEDU, poonamallee block,
Tiruvallur District

List of Translators

Y. Jyothi, SGT
PUPS, C.N. Kandigai, Pallipat Block
Tiruvallur District.

T. Hemavathi, SGT
PUPS, Edigapettai, Pallipat Block,
Tiruvallur District

Govinda Mandadi, BT Asst Telugu
PUMS, Kotha Kuppam, Pallipat block,
Tiruvallur District.

D. Venkateswarulu, SGT
PUPS, K.G. Kandigai, Pallipat block,
Tiruvallur District.

T. Venkatesan, SGT
PUPS, K.R. Kuppam, Pallipat block,
Tiruvallur District.

Digital Content Team

B. Magdalene Premalatha,
Digital Content Co-ordinator,
B.T. Asst., SCERT, Chennai.

T. Sivamalar Mannan, SGT,
PUPS, Kokkarakalvalasu,
Thoppampatti Block, Dindigul.

S. Gopalakrishnan,
B.T. Asst., GBHSS, Kunnam,
Perambalur.

Art and Design Team

M. Amalraj,
Layout Co-ordinator
B.T. Asst., SCERT, Chennai.

S. Praveen, Designer

Illustration

B. Pramoth

Wrapper Design

Kathir Arumugam

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.
Printed by offset at: